మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

సూర్య ఘర్‌కు తొగుట గ్రామం ఎంపిక

తొగుట, మే 22, ప్రభాతవార్త : దుబ్బాక నియోజకవర్గంలోని తొగుట మండల కేంద్రమైన తొగుట గ్రామము ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం సుమారుగా 800 ఇండ్లపైన సోలార్ ఏర్పాటు పైలెట్ గ్రామంగా ఎంపిక చేయడం పట్ల ..ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి అమర్,గ్రామ సర్పంచ్ పాగాల శోభా కొండల్ రెడ్డిలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఇంచార్జి మంత్రి వర్యులు వివేక్ వెంకటస్వామి, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డిలకు మండల ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.... కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పిట్ల సత్తయ్య, సర్పంచులు రాంపురం రమేష్, లాచోళ్ళ రవీందర్, ఉపసర్పంచ్ల ఫోరం అధ్యక్షులు ఉపేందర్, ఉపసర్పంచ్లు గౌస్,తిరుపతి, డైరెక్టర్లు బాలమల్లు, ఆన్సర్, నరసింహా రెడ్డి, సీనియర్ నాయకులు భూపాల్ రెడ్డి, శ్రీనకర్ రెడ్డి, మల్లారెడ్డి, మహిపాల్ రెడ్డి, భారత్ తేజ, పోచయ్య, రవీందర్, బాల్ రెడ్డి, నరసింహులు, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో రైతులు సహకరించాలి

సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్

హుస్నాబాద్ రూరల్, మే 22, ప్రభాతవార్త : రైతులు ధాన్యం కొనుగోలులో కాస్త సమయమనం పాటించి అధికారులకు సహకరించాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్ కోరారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మార్కెట్ యార్డులో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలును సిపి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడిన ఆమె, ధాన్యం లోడింగ్, అన్‌లోడింగ్ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుంచి ధాన్యాన్ని వీలైనంత త్వరగా కొనుగోలు చేసేందుకు కృషి చేస్తోందని తెలిపారు. కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగుతోందని, రైతులు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. రైతులు, ప్రజాప్రతినిధులు, నాయకులు అందరూ కలిసి కొనుగోలు కేంద్రాల్లో సమన్వయంతో వ్యవహరించి ప్రక్రియ విజయవంతం కావడానికి సహకరించాలని సిపి రష్మీ పెరుమాళ్ విజ్ఞప్తి చేశారు.

ఆయిల్‌ఫామ్ స్టాల్‌లను పరిశీలిస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహా

ఆయిల్‌ఫామ్ సాగుతో రైతులకు స్థిరమైన ఆదాయం

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా

కంది, మే 22, ప్రభాతవార్త: ఆయిల్ ఫామ్ సాగుతో రైతులు స్థిరమైన ఆదాయంతో పాటు అధిక ఆదాయం అందుకునే అవకాశం ఉందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి.దామోదర్ రాజనర్సింహా అన్నారు. శుక్రవారం జిల్లా స్థాయి 'ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక'లో భాగంగా గోద్రెజ్ ఆగ్రోవేట్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి మంత్రి దామోదర్ రాజనర్సింహా ముఖ్య అతిథిగా హాజరై ఏర్పాటు చేసిన స్టాల్‌లను పరిశీలించారు. ఆయిల్‌ఫామ్ సాగుకు సంబంధించి జిల్లా ఉద్యాన శాఖ అధికారి పి.సోమేశ్వరావు వివరించారు. ఆయిల్‌ఫామ్ సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహిస్తోందని పేర్కొన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ప్రభుత్వం నిర్ణయించిన ధరకే పంటను కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు క్రెడిట్ అవుతాయని వివరించారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణాన్ని మరింత పెంచేందుకు ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని మంత్రి అధికారులకు, రైతులకు సూచించారు. కార్యక్రమంలో గోద్రెజ్ ఆగ్రోవేట్ సంస్థ ప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో ప్రజాపాలన, ప్రగతి ప్రణాళికపై జిల్లా స్థాయి సమావేశం

సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి

జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లో వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్‌లను కలెక్టర్ ప్రారంభించి తిలకించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె.హైమావతి, జిల్లా గ్రంధాలయ సంస్థల చైర్మన్ దరిపెల్లి చంద్రం, హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి, మిరుదొడ్డి చిన్నకోడూర్, కొండపాక, ఏఎంసి చైర్మన్లు పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లాలోని వివిధశాఖలకు చెందిన అధికారులు తమతమ శాఖల ప్రగతిని చదివి వినిపించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు తదితరులు ఉన్నారు.

పశువులను అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు

పెద్దశంకరంపేట, మే 22, ప్రభాతవార్త :

మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు

పశువులను అక్రమ రవాణాచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు స్పష్టం చేశారు. మండల పరిధిలోని కోలపల్లి చెక్‌పోస్ట్‌వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక తనిఖీ కేంద్రాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీ విధానం, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, సంబంధిత అనుమతి పత్రాలు, రవాణా ధృవపత్రాలు తప్పనిసరిగా పరిశీలించాలని ఆదేశం చారు. తనిఖీ చేసిన ప్రతి వాహనం వివరాలను రిజిస్టర్లలో నమోదు చేసి పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. పశువుల అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. చెక్‌పోస్టుల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యం ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగా రాత్రివేళల్లో విధులు నిర్వహించే సిబ్బంది ట్రాఫిక్ బ్యాటన్స్, రిఫ్లెక్టివ్ జాకెట్లు తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. అక్రమ రవాణా లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు.ఈ సందర్భం గా ఎస్పీ వెంట మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్, ఎస్సై ఇన్‌స్పెక్టర్ సందీప్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

అనారోగ్యంతో సొసైటీ మాజీ చైర్మన్ మాణిక్‌రెడ్డి మృతి

కొల్చారం, మే 22 ప్రభాతవార్త:

మండల పరిధిలోని కొంగోడు గ్రామానికి చెందిన మాజీ సహకార సంఘం (సొసైటీ) చైర్మన్ మాణిక్ రెడ్డి అనారోగ్యంతో కన్నుమూశారు. గత వారం రోజులుగా హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించడంతో గురువారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు.మాణిక్ రెడ్డి మృతి వార్త తెలిసిన వెంటనే నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా రెడ్డి వారి నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాణిక్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొని నివాళులర్పించారు. మాణిక్ రెడ్డి గ్రామాభివృద్ధి, సహకార రంగ అభివృద్ధికి విశేష సేవలు అందించారని గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు గుర్తు చేసుకున్నారు. ఆయన మృతి పట్ల పలువురు రాజకీయ, సామాజిక నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

అవకతవకలుంటే ఫిర్యాదు చేయండి.. అధికారులను అవమానించడం సరికాదు

చైర్‌పర్సన్, కాంగ్రెస్ కౌన్సిలర్‌లపై బిఆర్ఎస్ కౌన్సిలర్ల ఆగ్రహం

మాట్లాడుతున్న కౌన్సిలర్లు చౌదరి చరిత, మద్దెల మాధవి, కొక్కు ప్రవీణ్

రామాయంపేట, మే 22, ప్రభాతవార్త :

ప్రజా సమస్యలు తీర్చాల్సిన మున్సిపల్ కార్యాలయానికే తాళం పడటంతో రామాయంపేటలో రాజకీయం రసవత్తరంగా మారింది. కార్యాలయ గదికి తాళం వేసిన వైనంపై బిఆర్ఎస్ కౌన్సిలర్లు భగ్గుమన్నారు. ఇదేమైనా మీ సొంత ఆస్తా..? అంటూ చైర్‌పర్సన్ గజవాడ లావణ్య, కాంగ్రెస్ కౌన్సిలర్లపై విరుచుకుపడ్డారు. అవకతవకలుంటే ఫిర్యాదు చేయండి..అధికారులను అవమానించడం సరికాదని బిఆర్ఎస్ కౌన్సిలర్లు చౌదరి చరిత, మద్దెల మాధవి, కొక్కు ప్రవీణ్ శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

కార్యాలయాలకు తాళాలు వేస్తారా...?

అవకతవకలు జరిగాయని అనుమానం ఉంటే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలి. విచారణ కోరాలి. అంతేగానీ, ఇలా ఆఫీసర్లను బహిరంగంగా అవమానించి పాలన స్తంభింపజేయడం ఏం పద్ధతి..? అంటూ నిలదీశారు. ప్రజల పన్నులతో నడిచే కార్యాలయాన్ని మూసివేసే హక్కు ఎవరిచ్చారని ప్రశ్నించారు.

మహిళా సిబ్బందిపై వేధిస్తే సహించేది లేదు...

మున్సిపాలిటీలో పనిచేస్తున్న మహిళా సిబ్బందిని కాంగ్రెస్ నేతలు వేధిస్తున్నారని బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఆరోపించారు. అధికారం ఉందికదా అని మహిళా ఉద్యోగులను ఇబ్బంది పెట్టడం దుర్మార్గమన్నారు. వెంటనే మీ వైఖరి మార్చుకోవాలని.. లేదంటే మహిళా లోకంతో కలిసి పెద్దఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

ప్రజాస్వామ్యంలో నిరంకుశత్వం నడవదు...

కాంగ్రెస్ పాలకవర్గం నిరంకుశంగా వ్యవహరిస్తోందని, ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు తీర్పు ఇచ్చింది సేవ చేయమని, పెత్తనం చెలాయించమని కాదన్నారు. కార్యాలయాలకు తాళాలు వేసి ప్రజా పనులను అడ్డుకోవడం నియంతృత్వమే అవుతుందని అన్నారు. వెంటనే తాళంతీసి పాలన కొనసాగించాలని, లేదంటే ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటామని కౌన్సిలర్లు చరిత, మాధవి, ప్రవీణ్ స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై పట్టణంలో తీవ్ర చర్చ జరుగుతోంది.

భాగ్యరెడ్డి వర్మకు నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

భాగ్యరెడ్డివర్మ ఆశయాలు యువతకు ఆదర్శం

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి మున్సిపాలిటీ, మే 22, ప్రభాతవార్త : సామాజిక సమానత్వం, విద్యావిస్తరణ, అణగారినవర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ అని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. భాగ్యరెడ్డి వర్మ జయంతి సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జయంతి వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన వర్గాలకు విద్య, ఆత్మగౌరవం, సమాన హక్కుల కోసం భాగ్యరెడ్డివర్మ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పాండు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి,జిల్లా అధికారులు,ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు..

ప్రమాదావశత్తు నీట మునిగి యువకుడు మృతి

పాపన్నపేట, మే 22, ప్రభాతవార్త : ప్రమాదవశత్తు నీటి మునిగి ఒక యువకుడు మృతి చెందిన సంఘటన ఏడుపాయల చెక్ డ్యాం వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబీకుల కథనం ప్రకారం... సంగారెడ్డి జిల్లాలోని హత్నూర మండలం నవాపేట గ్రామనికి చెందిన కంకరి నాగరాజు (32) శుక్రవారం ఉదయం అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చి చెక్‌డ్యాంలోని నీటిలో దిగి సాన్నం ఆచారించడానికి వెళ్లగా ప్రమాదవశత్తు మునిగి మృతి చెందాడు. అదే సమయంలో అటుగా వచ్చిన సెక్యూరిటీ గార్డుకు గట్టుమీద బట్టలు,సెల్‌ఫోన్ గమనించి వెంటనే సెల్‌ఫోన్‌లో మృతుడి కుటుంబీకులకు సమాచారం అందించాడు. మృతుడి తండ్రి కంకరి మానయ్య ఏడుపాయలకు చేరుకొని గజఈత గాళ్ల సహాయంతో గాలింపు చేయగా మృత దేహం లభ్యంకావడంతో పాపన్నపేట పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందకున్న పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.

ఎసిబి వలలో విద్యుత్ శాఖ ఎడిఈ

ఏడిఈ రమణారెడ్డి

నర్సాపూర్, మే 22, ప్రభాతవార్త : ఏసిబి వలో ఓ అవినీతి తిమింగళం పట్టుబడ్డది ఆయితే ఈ తిమింగళం ఓ కాంట్రాక్టర్ నుండి లంచం తీసుకుంటుండగా ఏసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఓ కాంట్రాక్టర్ అతని బిల్లు చెల్లింపుల విషయంలో లంచం డిమాండ్ చేయగా సదరు కాంట్రాక్టర్ నుండి లంచం తీసుకుంటుండగా నర్సాపూర్ విద్యుత్ శాఖ ఏడిఈ శుక్రవారం ఏసీబీ అధికారులకు చిక్కారు. ఈ సందర్భంగా ఏసీబీ డి.ఎస్.పి కె.సుదర్శన్ విలేకరులతో తెలిపిన వివరాల ప్రకారం 2023 నుండి 2025 వరకు ఓ కాంట్రాక్టర్ 11 ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్లకు సంబంధించిన 3 లక్షల 15 వేల పనులు పూర్తి చేయడం జరిగింది. వీటి బిల్లులు ఫార్వర్డ్ చేయడానికి సదరు కాంట్రాక్టర్ ను నర్సాపూర్ ఏడిఈ రమణారెడ్డి 30,000 లంచం డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఈనెల 20వ తేదీన కాంట్రాక్టర్ మెదక్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఇది నిజమా కాదా అని తెలుసుకోవడానికి కాంట్రాక్టర్ ను ఏడిఈ దగ్గరకు పంపగా 20 లేదా 25 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. కాంట్రాక్టర్ తో డబ్బులు పంపించగా ఏడీఈ రమణారెడ్డి తీసుకోగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగింది. ఇంకా ఇలాంటి అవినీతికి పాల్పడ్డాడని అనుమానంతో అతని ఇంటిని సెర్చ్ చేయడం జరిగింది. లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఏడిఈ రమణారెడ్డిని కోర్టులో ప్రొడ్యూస్ చేస్తామని ఎసిబి డిఎస్పి సుదర్శన్ వెల్లడించారు. ఎక్కడైనా ప్రభుత్వ అధికారులు లంచం అడిగితే 1064 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించాలని సూచించారు. ఈ దాడుల్లో ఇన్స్పెక్టర్లు వెంకటేష్, రమేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

అనారోగ్యంతో మాజీ వైస్ ఎంపిపి మృతి

తలారి నర్సింలు (ఫైల్)

రాయపోల్, మే 22 (ప్రభాతవార్త): రాయపోల్ మండలం రామారం గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి, ఉమ్మడి దౌల్తాబాద్ మండల మాజీ వైస్ ఎంపిపి తలారి నర్సింలు అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మృతిచెందారు. గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యతో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. 2014లో టిఆర్ఎస్ పార్టీ నుండి ఉమ్మడి దౌల్తాబాద్ మండల వైస్ ఎంపిపిగా గెలుపొందిన నర్సింలు ప్రజలకు సేవలందించి ప్రత్యేక గుర్తింపు పొందారు. 2019 స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున జెడ్‌పిటిసి అభ్యర్థిగా పోటీచేసి ఓటమి పాలయ్యారు. అనంతరం బిజెపిలో చేరి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా కొనసాగుతున్నారు. ఆయన మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, గ్రామస్తులు ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

వివరాలు అడిగి తెలుసుకుంటున్న పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్

ఇంట్లో నిద్రిస్తున్న మహిళపై దాడి

చికిత్స పొందుతూ మృతి.. మంచినీళ్ల బండలో ఘటన.. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన సిపి రష్మి పెరుమాళ్

అక్కన్నపేట, మే 22, ప్రభాతవార్త : సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం మంచినీళ్ల బండ గ్రామంలో గురువారం రాత్రి దారుణఘటన చోటు చేసుకుంది. ఇంట్లో నిద్రిస్తున్న మహిళపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి మెడలోని బంగారు గొలుసును ఎత్తుకెళ్లారు. తీవ్రంగా గాయపడిన మహిళ ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మృతి చెందింది. గ్రామస్తులు, పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బోయిని కనకయ్యకు ఇద్దరు భార్యలు ఉండగా, మొదటి భార్య బోయిని రాజ్యలక్ష్మి(47) కూలీ పనులు చేస్తూ జీవనం సాగి స్తోంది. కనకయ్య హమాలీ పనికి వెళ్లగా ఇంటికి రాలేదు. మరో భార్య రాధవ్వ బయటకు వెళ్లడం తో రాజ్యలక్ష్మి ఒంటరిగా ఇంట్లో భోజనం చేసి నిద్రించింది. ఈ సమయంలో ఇంట్లో ఎవరూ లేరని గమనించిన దుండగులు ఆమెపై దాడి చేసి మెడలో ఉన్న పుస్తెలతాడును ఎత్తుకెళ్లినట్లు సమా చారం. అనంతరం ఇంటికి వచ్చిన రాధవ్వ, రాజ్యలక్ష్మి తీవ్ర గాయాలతో మంచంపై ఉండ టాన్ని గమనించి స్థానికులకు సమాచారం ఇచ్చింది. వెంటనే 108 అంబులెన్స్ ద్వారా హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ తెల్లవారుజామున రాజ్యలక్ష్మి మృతి చెందింది. అయితే బంగారం కోసం దుండగులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారా..? లేక హత్యను దొంగతనంగా చిత్రీకరించేందుకు ఎవరైనా ప్రయత్నించారా..? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఘటన సమాచారం తెలుసుకున్న సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్, ఏసీపీ సదానందం ఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ సహాయంతో ఆధారాలు సేకరించి అన్ని కోణాల్లో విచారణ చేపట్టినట్లు తెలిపారు.

సరస్వతిమాత పుష్కరాలకు ప్రత్యేక బస్సులు

హుస్నాబాద్ రూరల్, మే 22, ప్రభాతవార్త :

హుస్నాబాద్ పరిసర ప్రాంత భక్తులకు కాళేశ్వరంలో జరుగుతున్న శ్రీ సరస్వతి మాత అంత్య పుష్కరాల సందర్భంగా భక్తుల సౌకర్యార్థం హుస్నాబాద్ బస్ స్టేషన్ నుండి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ ఎన్. వెంకన్న తెలిపారు. ఈ ప్రత్యేక బస్సులు హుస్నాబాద్ నుండి వయా కరీంనగర్ మార్గంలో కాళేశ్వరానికి నడపబడనున్నాయని పేర్కొన్నారు. భక్తులు ఈ ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని వినియోగించుకుని సురక్షితంగా పుష్కరాలకు వెళ్లాలని కోరారు.

షార్ట్‌సర్క్యూట్‌తో గడ్డి, పశుగ్రాసం దగ్ధం

దగ్ధమైన పశుగ్రాసం దృశ్యం

అక్కన్నపేట, మే 22, ప్రభాతవార్త : అక్కన్నపేట మండలం ఎల్లమ్మ గుడి సమీపంలో జిల్ల ఒదెయ్య పశువుల పాక దగ్గర షార్ట్ సర్క్యూట్ జరిగి భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో రెండు ఎకరాల పశుగ్రాసం, ఐదు ఎకరాల గడ్డి దగ్ధమైంది. విషయం తెలుసుకున్న స్థానికులు వెంటనే గ్రామపంచాయతీ ట్యాంకర్ సహాయంతో మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించారు. గ్రామ పారిశుధ్య సిబ్బంది, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మంటలు వ్యాపించకుండా నియంత్రించడంలో సహకరించారు. ఈ ఘటనతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో వ్యక్తికి రూ.10 వేల జరిమానా

కొల్చారం, మే 22 (ప్రభాతవార్త): మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి శివారులోఉన్న ఏడుపాయల టీ జంక్షన్ వద్ద కొల్చారం ఎస్సై మొహియుద్దీన్ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో జోగిపేటకు చెందిన బి.ప్రవీణ్ మద్యం తాగినట్లు నిర్ధారణ అయింది. దీంతో కేసు నమోదు చేసి శుక్రవారం మెదక్ న్యాయస్థానానికి హాజరుపరిచారు. కేసును విచారించిన మెదక్ మెజిస్ట్రేట్ మద్యం తాగి వాహనం నడిపినందుకు ప్రవీణ్‌కు రూ.10,000 జరిమానా విధించినట్లు ఎస్సై మొహియుద్దీన్ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక డ్రైవ్‌లు కొనసాగుతాయని, ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షి తం గా ప్రయాణించాలని ఎస్సై సూచించారు.

పాము కాటుతో బాలుడి మృతి

నర్సాపూర్, మే 22, ప్రభాతవార్త : నిద్రిస్తుండగా పాము కాటుకు గురై ఒక బాలుడు మృతి చెందిన సంఘటన నర్సాపూర్ మండలం ఎల్లాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ రంజిత్‌కుమార్‌రెడ్డి కథనం ప్రకారం... కౌడిపల్లి మండలం సలాబత్‌పూర్ గ్రామ శివారులోని పీర్లతండాకు చెందిన నునావత్ రాజు వారం రోజులు క్రితం నర్సాపూర్ మండలంలోని ఎల్లాపూర్ గ్రామ శివారుల గల ఓ మామిడి తోటలో పనిచేయడానికి భార్య జ్యోతితో పాటు పెద్ద కుమారుడు నునావత్ మహేష్(14), రెండవ కుమారుడు నునావత్ రాకేష్‌తోపాటు మామిడి తోటలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం రాత్రి అందరూ భోజనాలు చేసిన అనంతరం మామిడి తోటలో వీరికి కేటాయించిన రూమ్ ఎదుట తండ్రి రాజు, పెద్ద కుమారుడు నునావత్ మహేష్ పడుకున్నట్లు తెలిపారు. మధ్య రాత్రి మహేష్ కాలుకు ఏదో విషపురుగు కరిచిందని లేచారు. కాలు పరీక్షి ంచి చూడగా ఏదో విషపూరిత మైన పాము కాటువేసి ఉన్నట్లు గ్రహించారు. ఇంతలోనే మామిడి తోటలో డ్రైవర్‌గా పనిచేస్తున్న తలారి రవికి ఫోన్ చేయగా అతను వచ్చి ఇద్దరు కలిసి మహేష్‌ను బైక్ పై సంగారెడ్డి ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆసుపత్రిలో డాక్టర్ పరీక్షి ంచి అప్పటికే మహేష్ మృతి చెందినట్లు చెప్పారని తెలిపారు. మృతుడి తండ్రి నునావత్ రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంజిత్ కుమార్‌రెడ్డి తెలిపారు

నేడు మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల ఎన్నిక

జహీరాబాద్ మే 22 ప్రభాతవార్త

జహీరాబాద్ మున్సిపాలిటీకి సంబంధించి మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎన్నికల 23వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ సమావేశం మందిరంలో నిర్వహిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ జైత్రిరామ్ తెలిపారు. మున్సిపల్ కోఆప్షన్ నలుగురు సభ్యులు ఇద్దరు జనరల్ ఇద్దరు మహిళలు ఇందులో ఒకరు మైనార్టీ జనరల్ మరొకరు మైనారిటీ మహిళలకు రెండు జనరల్‌కు కేటాయించడం జరిగిందని తెలిపారు. కోఆప్షన్ సభ్యులకు నోటిఫికేషన్ జారీ చేయగా 35 అప్లికేషన్ రాగా వాటిని పరిశీలించి ఆమోదించడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుల ఎన్నికకు కౌన్సిలర్లు, ఎక్స్ అఫిషియో సభ్యులు విధిగా హాజరుకావాలని కోరారు.

కాంగ్రెస్‌కు తలనొప్పిగా మారిన కోఆప్షన్ సభ్యుల ఎన్నిక

జహీరాబాద్ మే 22 ప్రభాతవార్త : మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక కాంగ్రెస్ పార్టీకి తలనొప్పిగా మారింది. నాలుగు కోఆప్షన్ సభ్యుల ఎన్నికకు మున్సిపల్ కమిషనర్ గత నెలలో నోటిఫికేషన్ జారీ చేయగా పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీ తరపున 30 మందికి పైగా అభ్యర్థులు నామినేషన్లను దాఖలుచేశారు. నాలుగు స్థానాలకు 30 పైగా కాంగ్రెస్ పార్టీ నుండి ఆశావాహులు నామినేషన్ దాఖలు చేయడంతో కోఆప్షన్ సభ్యుల ఎన్నిక కష్టంగా మారింది. 30 మందిలో ఎవరిని కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నిక చేయాలో అధిష్టానానికి అంతు పట్టడం లేదు. కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక విషయమై మున్సిపల్ సమావేశం మూడుసార్లు నోటిఫికేషన్ జారీచేయగా వివిధ కారణాలవల్ల వాయిదాపడుతూ వచ్చింది. చివరకు ఈనెల 23వ తేదీ శనివారం కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక ఉంటుందని మున్సిపల్ కమిషనర్ సర్క్యులర్ జారీ చేయడంతో రెండు రోజులుగా కాంగ్రెస్ పార్టీ లో అభ్యర్థుల ఎంపిక విషయమై చర్చలు జరుగుతున్నాయి. మాజీమంత్రి నియోజకవర్గ కాంగ్రెస్ విషయాలు డాక్టర్ ఏ చంద్రశేఖర్ సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి నాయకులు డాక్టర్ ఉజ్వల్‌రెడ్డి చైర్మన్‌తో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కౌన్సిలర్లు హైదరాబాద్‌లోని ఎంపీ సురేష్ సెట్ కార్ నివాసములో చర్చలు జరిపిన చివరకు అభ్యర్థులు ఎంపిక కొలిక్కి రాలేకపోయింది.. కాంగ్రెస్ పార్టీలో అభ్యర్థులు ఎవరికి వారే కోఆప్షన్ పదవి కావాలని పట్టు పడటం తో అభ్యర్థులు ఎంపిక ఆలస్యమ వుతూ వస్తుంది. కౌన్సిల్లో మొత్తం 37 వార్డులకు గాను బిఆర్ఎస్ 15 బిజెపి 3 సభ్యులు కాగా కాంగ్రెస్ పార్టీ 14 ఎంఐఎం 2 ముగ్గురు ఇండిపెండెంట్ తో పాటు ఎంపీ సురేష్ సెట్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వానికి లబ్ధిదారుల కృతజ్ఞతలు



ఇందిరమ్మ ఇంటికి గృహప్రవేశం చేసిన దృశ్యం

సదాశివపేట, మే 22, ప్రభాతవార్త:

సంగారెడ్డి నియోజకవర్గంలోని సదాశివపేట మండలం వెంకటాపూర్ గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టిజిఐఐసి చైర్మన్ నిర్మలాజగ్గారెడ్డి సహకారంతో చేపట్టిన ఈ కార్యక్రమానికి సిడిసి చైర్మన్ గడీల రాంరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై గృహప్రవేశాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చాట్ల సిద్దన్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్, నాయకులు మాణిక్‌రెడ్డి, మాచిరెడ్డిపల్లి సర్పంచ్ మోహన్‌గౌడ్, ఉపసర్పంచ్ మహేందర్, డి.కృష్ణ, ఎండి ఖలీల్, గ్రామశాఖ అధ్యక్షుడు గడ్డం సత్యనారాయణ, విజయ్‌కుమార్, వెంకటేశం, అశోక్, కుమార్, మల్లేశం, శ్రీకాంత్, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు బి.ప్రేమానందం, సరిత దంపతులు ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు వ్యక్తంచేశారు.

రైతులకు మెరుగైన సేవలందించడమే లక్ష్యం

-ఎమ్మెల్యే చింత ప్రభాకర్

కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న దృశ్యం

సదాశివపేట, మే 22, ప్రభాతవార్త:

రైతులు పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేసి, వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలనే లక్ష్యంతో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో డిసిఎంఎస్ సదాశివపేటలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం అన్నివిధాలుగా అండగా నిలుస్తోందని, కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకంగా ధాన్యం సేకరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో టిజిఐఐసి చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, సదాశివపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చిల మల్లన్న, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, సదాశివపేట మండలంలోని పలువురు సర్పంచులు, పట్టణ అధ్యక్షుడు నాగరాజుగౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొగ్గు శ్రీనివాస్, పురపాలకశాఖ కౌన్సిలర్లు, నాయకులు, తెలంగాణ మంజీరా రైతుసమాఖ్య అధ్యక్షుడు పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

మాసాయిపేటలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

మసీదును సందర్శించిన అధికారులు

వెల్దుర్తి, మే 22, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన మాసాయిపేటలో శుక్రవారం అధికారులు ప్రజాపాలన ప్రగతిప్రణాళికలో భాగంగా పురాతన ఆలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపిడివో విగ్నేశ్వర్, సర్పంచ్ కృష్ణారెడ్డి, ఆధ్వర్యంలో పురాతన కట్టడాలు, బురుజులు, ఆలయాలు, మసీదు, మాసానమ్మ దర్గా, కట్టడాలను సందర్శించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ వార్డు మెంబర్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి రాణి తదితరులు పాల్గొన్నారు.

సిఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

కొల్చారం, మే 22, ప్రభాతవార్త:

రాష్ట్రంలోని కార్మికులకు కనీస వేతనాలను భారీగాపెంచుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్‌ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ శుక్రవారం కొల్చారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు నిర్వహించారు. మండలకాంగ్రెస్ అధ్యక్షుడు మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో మెదక్-హైదరాబాద్ ప్రధాన రహదారిపై బస్టాండ్ ఆవరణలో సిఎం రేవంత్‌రెడ్డి, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి చిత్రపటాలకు పాలతో అభిషేకం చేశారు. కార్యక్రమంలో రాంపూర్ సర్పంచ్ నెల్లి రాజు, తుక్కాపూర్ మాజీ సర్పంచ్ మాధవి శ్రీశైలం, కాంగ్రెస్‌నాయకులు నాగరాజు, తుడం రామ కిష్టయ్య, ఉపేందర్‌గౌడ్, విజయ్‌గౌడ్, మైనార్టీవిభాగం నాయకులు సమీర్, ఖలీమ్, దశరథరాములు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

శంకరయ్య మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి

-ఎమ్మెల్యే సునీతారెడ్డి

కొల్చారం, మే 22, ప్రభాతవార్త:

కొల్చారం మండలంలోని చిన్నఘనపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ నిర్లక్ష్యం, జాప్యమే రైతు శంకరయ్య మృతికి కారణమని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి ఆరోపించారు. శుక్రవారం గ్రామంలోని సొసైటీ ఆవరణలో ధాన్యం విక్రయాల కోసం వేచి ఉన్న రైతు శంకరయ్య గుండెపోటుతో కుప్పకూలి మృతిచెందిన నేపథ్యంలో బాధిత కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతులు రోజుల తరబడి కల్లాల వద్ద ధాన్యాన్ని నిల్వ ఉంచి తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదన్నారు. ధాన్యం తరలింపునకు అవసరమైన లారీలు సమయానికి అందుబాటులో లేకపోవడంతో రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలోని సొసైటీ ఆవరణలో రైతులతో సమావేశమైన ఎమ్మెల్యే, వారి సమస్యలను తెలుసుకున్నారు. మండలంలో సుమారు 50 శాతం ధాన్యం ఇంకా కల్లాలవద్దనే ఉండిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ఈ విషయమై మెదక్ జిల్లా జాయింట్ కలెక్టర్ నాగేష్‌తో ఫోన్‌లో మాట్లాడి, ధాన్యం తరలింపునకు వెంటనే చర్యలు చేపట్టాలని కోరినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దొంతి చంద్రగౌడ్, యువతవిభాగం అధ్యక్షుడు కొనపూర్ సంతోష్‌రావు తోపాటు బిఆర్ఎస్ నాయకులు నరేందర్‌రెడ్డి, బాగారెడ్డి, సోమా నర్సింలు, రాజాగౌడ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఇస్నాపూర్ మున్సిపాలిటీలో అభివృద్ధి పరుగులు

-పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

పటాన్‌చెరు, మే 22, ప్రభాతవార్త:

ఇస్నాపూర్ మున్సిపాలిటీ ప్రజలు ఎంతో నమ్మకంతో బిఆర్ఎస్ పార్టీకి పట్టంకట్టారని, వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా ప్రతికాలనీలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఇస్నాపూర్ మున్సిపల్‌పరిధిలోని పాశమైలారం, ఇస్నాపూర్, చిట్కుల్ వార్డులలో అంతర్గత మురుగునీటి కాలువలు, సిసిరోడ్ల నిర్మాణ పనులకు పాలకవర్గం సభ్యులతో కలిసి శంకుస్థాపనచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రతివార్డు శరవేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పారిశ్రామికవాడగా ఉండడంతో పెద్ద ఎత్తున ప్రజలు ఉపాధి పొందుతూ ఇక్కడే స్థిరనివాసం ఏర్పరచుకుంటున్నారని పేర్కొన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ప్రభుత్వసహకారం, పరిశ్రమల సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధిపనులకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములుకావాలని విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుమలత, మాజీ ఎంపిపి శ్రీశైలంయాదవ్, సీనియర్ నాయకులు, కౌన్సిలర్ పాండు, మాజీ ఎంపిటిసి నరేందర్‌రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు మమత, వెంకటేష్, ఆంజనేయులు, రాహుల్‌రెడ్డి, ఈశ్వరమ్మ, కిషోర్‌రెడ్డి, మంజుల, సంధ్యనవీన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, లత, అరుణ్, రాజు, కోఆప్షన్ సభ్యులు విష్ణువర్ధన్‌రెడ్డి, నిజాముద్దీన్‌బాబా, సోనియారాజు, ఆసియాబేగం, తదితరులు పాల్గొన్నారు.

క్రిస్టియన్ల సంక్షేమానికి పెద్దపీట...

నియోజకవర్గంలోని క్రిస్టియన్ల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని ఎమ్మెల్యే జిఎంఆర్ అన్నారు. జెపి కాలనీ డివిజన్ పరిధిలోని బండలగూడ జిఎంఆర్ మార్గ్‌లో నూతనంగా నిర్మించిన చర్చిని శుక్రవారం ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలలో భక్తిభావం పెంపొందించడంలో చర్చిలు దోహదపడతాయని తెలిపారు. నూతన చర్చి నిర్మాణానికి ప్రభుత్వంతో చర్చించి భూమిని కేటాయించడం జరిగిందని తెలిపారు. చర్చి అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్‌రెడ్డి, మాజీఎంపిపి యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, చర్చి ఫాదర్ ఆండ్రూస్ పాల్గొన్నారు.

పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం

చందపేటలోని కోట వద్ద చెత్తా-చెదారాన్ని తొలగిస్తున్న దృశ్యం

చిన్నశంకరంపేట, మే 22, ప్రభాతవార్త:

గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే అందరూ ఆరోగ్యంగా ఉంటారని ఎంపీడీవో దామోదర్ అన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక హెరిటేజ్ వీక్‌లో భాగంగా శుక్రవారం మండల పరిధి చందంపేటలోని పురాతన గడి వద్ద పిచ్చి మొక్కలను సర్పంచి ప్రవిణ్‌తో కలిసి తొలగించారు. గ్రామాలభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పాటునందించాలని ఆయన తెలిపారు.

ప్రజాధనాన్ని వృథాచేస్తున్న రాష్ట్రప్రభుత్వం

-తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దొడ్ల వెంకట్

సదాశివపేట, మే 22, ప్రభాతవార్త:

తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ... సదాశివపేట పట్టణంలోని గంజి మైదానంలో రెండు సంవత్సరాల క్రితం శంకుస్థాపన చేసి వెజ్-నాన్‌వెజ్ మార్కెట్‌యార్డ్‌ను ప్రారంభించారు. కానీ పనులు మధ్యలో ఆగిపోవడం వలన నిర్మించిన సగభాగం కూడా పగుళ్లకు గురవుతుంది. రెండు సంవత్సరాలు అయినా కాని పనులను పునఃప్రారంభించకపోవడం అధికారుల నిర్లక్ష్యమా, కాంట్రాక్టు నిర్లక్ష్యమా అర్థం కావడంలేదు. 8 కోట్లతో నిర్మించబడిన ఈ మార్కెట్‌యార్డ్‌ను మధ్యలో ఆపడం దారుణమైనటువంటి చర్య అని, జిల్లా కలెక్టర్ వెంటనే చొరవ తీసుకొని ఆగిపోయిన మార్కెట్‌యార్డ్ పనులను వెంటనే ప్రారంభించాలని మార్కెట్‌యార్డ్ లేకపోవడం వలన వీధి వ్యాపారులు తోపుడు బండ్లు వేసుకొని తిరిగి వ్యాపారం చేసుకోవడం వలన వాహనదారులకు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అంతేకాకుండా బుధవారం మార్కెట్లో ప్రజలు అధికసంఖ్యలో రావడం వలన దొంగలకు అనువుగా మారుతుందని, ఇప్పటికైనా జిల్లాకలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని ఈ వెజ్-నాన్‌వెజ్ మార్కెట్‌యార్డ్‌ను ప్రారంభించాలని ఆయన అన్నారు. అంతేకాకుండా ప్రజాధనాన్ని వృథాచేస్తూ సదాశివపేట పట్టణంలో ఇంకా చాలాచోట్ల నిర్మాణాలు నిరుపయోగంగా ఉన్నాయి. వాటన్నిటిపై కూడా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.

హుగ్గెల్లిలో సిసి రోడ్డు పనులకు శ్రీకారం

-పనులు ప్రారంభించిన సర్పంచ్ పట్లోళ్ల విమలా శ్రీనివాస్‌రెడ్డి

కొనసాగుతున్న సిసి రోడ్డు పనుల నిర్మాణం

జహీరాబాద్, మే 22, ప్రభాతవార్త:

జహీరాబాద్ మండల పరిధిలోని హుగ్గెల్లి గ్రామపంచాయతీలో ఎస్సీ వాడలో రూ.12 లక్షల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ పట్లోళ్ల విమలా శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఎస్సీకాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న రవాణాసమస్యలను పరిష్కరించడంతో పాటు మెరుగైన రాకపోకలకు ఈ సిసి రోడ్డు నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను అందించేందుకు గ్రామ పంచాయతీ కట్టుబడి ఉందని, హుగ్గెల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని సర్పంచ్ విమలా శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ఆకస్మిక తనిఖీ

తనిఖీలు నిర్వహిస్తున్న దృశ్యం

నర్సాపూర్ రూరల్, మే 22, ప్రభాతవార్త:

నర్సాపూర్ మండలంలోని రెడ్డిపల్లి రైస్‌మిల్లుతో పాటు పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆర్డీవో రామకృష్ణ, ఎమ్మార్వో శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా ధాన్యం సేకరణ, గోదాముల వినియోగం, నిల్వల పరిస్థితి తదితర అంశాలపై అధికారులు, మిల్లర్లతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుంచి చివరి గింజ వరకు ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి కట్టుబడి ఉందని, కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా క్షేత్రస్థాయిలో భరోసా కల్పించాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రోజువారీ సేకరణను పెంచే దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అవంచ, రెడ్డిపల్లి ప్రాంతాల్లో ఉన్న గోదాములను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకువచ్చి ధాన్యం నిల్వకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతిపక్ష నాయకులు రైతులను తప్పుదోవ పట్టించేలా అసత్య ప్రచారాలు చేస్తున్నారని, అలాంటి ప్రచారాలను నమ్మవద్దని రైతులకు విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో రెడ్డిపల్లి సర్పంచ్ పద్మావతిఅశోక్‌గౌడ్, కాజీపేట సర్పంచ్ యాదగిరిగౌడ్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు కిషన్, నిరంజన్‌గౌడ్, ఇతర ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, వివిధగ్రామాల రైతులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు

-మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్‌గౌడ్

కాలనీలో సమస్యలు తెలుసుకుంటున్న మున్సిపల్ చైర్మన్ కుమార్‌గౌడ్

గుమ్మడిదల, మే 22, ప్రభాతవార్త:

గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని 11వవార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టేందుకు మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్‌గౌడ్ శుక్రవారం కాలనీల్లో విస్తృతంగా పర్యటించారు. వార్డులోని ప్రతి వీధిని సందర్శిస్తూ స్థానికులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కాలనీల్లో నెలకొన్న డ్రైనేజీ సమస్యలు, తాగునీటి ఇబ్బందులు, వీధి దీపాల నిర్వహణ, రహదారుల మరమ్మతులు తదితర మౌలిక వసతుల సమస్యలను కాలనీవాసులు చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను పరిశీలించిన కుమార్‌గౌడ్ ప్రజల ఇబ్బందులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మున్సిపాలిటీపరిధిలోని అన్నివార్డుల సమగ్ర అభివృద్ధికి తమ పాలకవర్గం కట్టుబడి పనిచేస్తోందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాలనీవాసులు, సికెజి యువసేన సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా అల్లాడి వీరేశంగుప్త జన్మదిన వేడుకలు

సదాశివపేట, మే 22, ప్రభాతవార్త:

ప్రముఖ వస్త్ర వ్యాపారవేత్త, ఆధ్యాత్మికవేత్త, సమాజ సేవకుడు, దత్తగిరి చారిటబుల్‌ట్రస్ట్ సంస్థల అధ్యక్షుడు అల్లాడి వీరేశంగుప్త 75వ జన్మదినోత్సవం శుక్రవారం కుటుంబసభ్యులు, శ్రేయోభిలాషుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా 27వవార్డు కౌన్సిలర్ నామ స్రవంతి, రవికిరణ్ దంపతులు అల్లాడి వీరేశంగుప్తను ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

సరైన సమయంలో ధాన్యం కొనని ప్రభుత్వం

-కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల తిప్పలు

-జిన్నారంలో బిజెపి నాయకుల నిరసన

వడ్లు కొనుగోలు చేయాలని ఎమ్మార్వోకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

జిన్నారం, మే 22, ప్రభాతవార్త:

వడ్ల కొనుగోళ్లలో జాప్యంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపిస్తూ బిజెపి పార్టీ నాయకులు జిన్నారం తహసీల్దార్‌కార్యాలయం ఎదుట నిరసనచేపట్టారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబోసిన వడ్లు రోజులతరబడి అలాగే ఉండిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. వడ్లను వెంటనే కొనుగోలు చేయాలని ఎమ్మార్వోకు వినతిపత్రం అందించేందుకు నాయకులు కార్యాలయానికి వెళ్లగా ఉదయం 11గంటలు దాటినా, అధికారులు, సిబ్బంది కార్యాలయానికి రాకపోవడంతో ఆగ్రహం వ్యక్తంచేశారు. అనంతరం తాళం వేసి ఉన్న కార్యాలయ ద్వారానికి వినతి పత్రాన్ని అతికించి నిరసన తెలిపారు. ప్రభుత్వం నిర్లక్ష్యంతో రైతులు నష్టపోతున్నారని, వెంటనే వడ్ల కొనుగోళ్లు పూర్తి చేయాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వంగేటి ప్రతాప్‌రెడ్డి, మండల బిజెపి అధ్యక్షుడు కొత్తకాపు జగన్‌రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వంగేటి రాజిరెడ్డి, కౌన్సిలర్లు కుమార్, స్వప్న, రాజేందర్‌రెడ్డి, వెంకటేష్, కోఆప్షన్ సభ్యులు కురుపల్లి నర్సింగరావు, జిల్లా కౌన్సిల్ సభ్యుడు పూడూరి సుధాకర్, నాయకులు శ్రీనివాస్ యాదవ్, దుబ్బ శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా పర్స సత్యనారాయణ వర్ధంతి

నివాళులర్పిస్తున్న సిఐటీయు నాయకులు తదితరులు

నర్సాపూర్, మే 22, ప్రభాతవార్త:

నర్సాపూర్ ఎల్లంకి కళాశాలలో శుక్రవారం సిఐటియు ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించగా ఈ సమావేశానికి సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.మల్లేశం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్మిక నేత పర్స సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు, నాయకులు నర్సింలు, చెంద్రయ్య, రుబ్లీ, సత్యనారాయణ, పెంటయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ సాగుకు రైతులు ముందుకురావాలి

-మండల వ్యవసాయ అధికారి

కొల్చారం, మే 22, ప్రభాతవార్త:

కొల్చారం మండల రైతులు సేంద్రియ సాగువైపు మళ్లేలా ప్రోత్సహించేందుకు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో జీలుగు విత్తనాలను 50 శాతం సబ్సిడీపై అందుబాటులో ఉంచినట్లు మండల వ్యవసాయ అధికారి తెలిపారు. అధిక మోతాదులో రసాయన ఎరువుల వినియోగం వల్ల తగ్గుతున్న భూసారాన్ని పునరుద్ధరించేందుకు ఈకార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. రైతులు జీలుగు విత్తనాలను 50 శాతం సబ్సిడీపై కేవలం రూ.2,452.50కే పొందవచ్చని తెలిపారు. ప్రస్తుతం 230 క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, వీటి పంపిణీ శనివారం ఉదయం 10గంటల నుంచి ప్రారంభమవుతుందని వెల్లడించారు. జీలుగు విత్తనాలు పొందాలనుకునే రైతులు పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్ కార్డు, మొబైల్ నంబర్‌తో కొల్చారం, దుంపలకుంట ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని సూచించారు. మండల వ్యవసాయ కార్యాలయం లేదా రంగంపేట్ రైతువేదిక ద్వారా ఆన్‌లైన్ పర్మిట్ తీసుకుని విత్తనాలను కొనుగోలు చేసుకోవచ్చని తెలిపారు. అలాగే రైతులకు జిప్సం 90 శాతం సబ్సిడీపై అందుబాటులో ఉందని, ఒక మెట్రిక్ టన్ను ధర రూ.534 మాత్రమేనని పేర్కొన్నారు. అవసరమైన రైతులు వ్యవసాయ శాఖ కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారులు కోరారు.

ఘనంగా పెద్దమ్మతల్లి కళ్యాణ మహోత్సవం

-జగదేవ్‌పూర్‌లో కులదైవాలకు బోనాలు

పెద్దమ్మతల్లి కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

జగదేవ్‌పూర్, మే 22, ప్రభాతవార్త:

జగదేవ్‌పూర్ మండలకేంద్రంలో శుక్రవారం ముదిరాజ్‌సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్‌ల కులదైవమైన పెద్దమ్మతల్లి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. శివసత్తుల పూనకాలతో కళ్యాణం ఘనంగా కొనసాగింది. అదేవిధంగా గ్రామంలో మహంకాళమ్మ కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం పెద్దలు రాగుల రాజయ్య, కొంపల్లి కృష్ణ, రాగుల నర్సింలు, రాయారం చంద్రయ్య, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు రాగుల రాజు, గ్రామ అధ్యక్షుడు బాలయ్య, ముఖ్య సలహాదారులు జర్నలిస్టు బలరాం, బాల్‌నర్సయ్య, కనకయ్య, ముదిరాజ్ సంఘ సభ్యులు, మహిళలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ వినియోగదారులు ఈ-కెవైసి చేయించుకోవాలి

-గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు నంబూరి శిరీష

బయ్యారంలో ఈ-కెవైసి చేయించుకుంటున్న వినియోగదారులు

గజ్వేల్, మే 22, ప్రభాతవార్త:

ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం గ్యాస్ సబ్సిడీ మరియు ఇతర సేవలు నిరంతరాయంగా అందుబాటులో ఉండేందుకు ఈ-కేవైసి ప్రక్రియ తప్పనిసరి కావడంతో వినియోగదారులు తప్పకుండా చేయించుకోవాలని గజ్వేల్ శేషమా గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు నంబూరి శిరీష తెలిపారు. శుక్రవారం గజ్వేల్ మండలం బయ్యారం గ్రామంలో ఈ-కెవైసి ప్రత్యేక క్యాంప్‌ను ఏర్పాటు చేయగా వినియోగదారులు పెద్దసంఖ్యలో హాజరై తమ ఆధార్ ధృవీకరణ, మొబైల్ నెంబర్ అప్‌డేట్‌తోపాటు ఇతర అవసరమైన వివరాలను నమోదు చేసుకున్నారని తెలిపారు. క్యాంప్ విజయవంతానికి సహకరించిన వినియోగదారులకు, సిబ్బందికి నంబూరి శిరీష ధన్యవాదాలు తెలిపారు.

విదేశీ పర్యటనలో ఉన్నప్పటికీ బాధితులకు అండ

సిద్దిపేట, మే 22, ప్రభాతవార్త ప్రతినిధి:

నంగునూరు మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన పులిగిల్ల లింగ ప్రసాద్ భద్రాచలం వద్ద రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలయ్యారు. చికిత్స నిమిత్తం నిమ్స్ ఆసుపత్రికి తరలించగా వైద్య సహాయ నిమిత్తం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ సర్పంచ్ రేకులపల్లి సంతోష్‌రెడ్డి ద్వారా మాజీ మంత్రి హరీష్‌రావుని సంప్రతించగా.. ఆయన విదేశీ పర్యటనలో ఉన్నప్పటికీ ప్రత్యేక చొరవ తీసుకుని తన వ్యక్తిగత సిబ్బంది ద్వారా పరిస్థితిని తెలుసుకుని రూ.2 లక్షల ఎల్‌ఓసి తక్షణమే అందించేలా చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు శుక్రవారం హరీష్‌రావు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు ఎల్‌ఓసిని అందజేశారు.

సిఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

జియాగూడ, మే 22, ప్రభాతవార్త:

అక్రమంగా తరలిస్తున్న గోవులను కాపాడిన గోరక్ష కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించడం ఎంతవరకు న్యాయమని గోల్కొండ జిల్లా బిజెపి అధ్యక్షులు టి.ఉమామహేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శుక్రవారం గోల్కొండ జిల్లా బిజెపి ఆధ్వర్యంలో పురానాపూల్ చౌరస్తావద్ద గోరక్ష కార్యకర్తలపై అక్రమకేసులు నమోదుచేయడాన్ని నిరసిస్తూ బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి నిరసన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు టి.ఉమామహేంద్ర మాట్లాడుతూ గోరక్ష కార్యకర్తలను వెంటనే బేషరతుగా విడుదలచేయాలని, హిందూ సంప్రదాయాలను అవమానించినవారిపై కేసులు పెట్టాలని, ఏకంగా మజ్లిస్ఎంఎల్‌సి గోవులను వెంట ఉండి వాహనాలలో తరలిస్తున్నా పోలీసులకు కనిపించడంలేదా అని ప్రశ్నించారు. తెలంగాణలో గోవుల అక్రమరవాణా, వధను అరికట్టాలని, గోమాతను రక్షించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. గోవుల అక్రమ తరలింపు అరికట్టకుంటే గోరక్ష కార్యకర్తలు రంగంలోకి దిగి అడ్డుకుంటామన్నారు. బిజెపి సీనియర్ నాయకులు రమేష్‌లాల్‌యాదవ్, సోమ్‌రాజ్‌సింగ్, కట్టప్ప, నటరాజ్ నామ్‌దారిలతో జిల్లా ప్రధాదికారులు పాల్గొన్నారు.

ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సర్పంచ్

గంగాధర్‌పల్లికి బస్సు సౌకర్యం కల్పించాలి

ములుగు, మే 22 (ప్రభాతవార్త): మండల పరిధిలోని గంగాధర్‌పల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి శుక్రవారం ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్, వైస్ ప్రెసిడెంట్ వై.నాగిరెడ్డి ఐపిఎస్‌ను హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ తమ గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం లేనందున ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సికింద్రాబాద్, గజ్వేల్ రెండు వైపుల నుంచి గ్రామానికి బస్సులను నడిపించాలని కోరారు. దీనిపై స్పందించిన ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్, వైస్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి త్వరలో బస్సు సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ తెలిపారు.

వడ్లను త్వరగా కొనుగోలు చేయాలి

డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బొల్లిపల్లి తిరుపతిరెడ్డి

వర్గల్, మే 22 (ప్రభాతవార్త): వడ్ల కొనుగోలును త్వరగా పూర్తి చేయాలని, తరుగు, తేమ లేకుండా కొనుగోలు చేయాలని, రైతులకు కావాల్సిన సదుపాయాలు కల్పించాలని బిజెపి వర్గల్ మండల అధ్యక్షుడు బొల్లిపల్లి తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. ఎంపి రఘునందన్‌రావు ఆదేశాల మేరకు శుక్రవారం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని ఐకెపి సెంటర్లలో కావాల్సిన లారీలను సమకూర్చాలన్నారు. రైతులకు ఏ ఇబ్బంది కలిగినా బిజెపి ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షుడు బండ్ల రవి, ప్రజాప్రతినిధులు నాచారం సర్పంచ్ ఈసూరి సారికయాదగిరి, సీతారాంపల్లి సర్పంచ్ కుక్కల ఆండాలు రామాంజనేయులు, ఉపసర్పంచ్ జ్ఞానేశ్వర్, వినయ్‌కుమార్, బూత్ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్, నాయకులు ఎర్రి బుచ్చిరెడ్డి, నరేందర్‌రెడ్డి, ప్రవీణ్, షాబాజ్, సత్యనారాయణ, కరుణాకర్‌గౌడ్, పవన్ కుమార్, వార్డుసభ్యులు నర్సింలుగౌడ్, వినయ్‌కుమార్, ఎల్లం, పాల్గొన్నారు.

హుస్నాబాద్‌లో...

తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందిస్తున్న బిజెపి నాయకులు

హుస్నాబాద్ టౌన్,మే 22 ప్రభాతవార్త : బీజేపీ రాష్ట్ర నేతల పిలుపు మేరకు హుస్నాబాద్‌లో ఎమ్మార్వోకు బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. అనంతరం బీజేపీ మండల అధ్యక్షుడు భూక్య సంపత్‌నాయక్ మాట్లాడుతూ, వడ్ల కొనుగోళ్లను త్వరగా పూర్తిచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల నుంచి తరుగు, తేమ పేర్లతో ఇబ్బందులు కల్పించకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు. కొన్ని గ్రామాల్లో లారీలు అందుబాటులో లేకపోవడంతో రైతులు ట్రాక్టర్లపై వడ్లను కొనుగోలు కేంద్రాలకు తరలించాల్సి వస్తోందని తెలిపారు. దీంతో రైతులకు అదనపు భారం పడుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే ఎక్కువ సంఖ్యలో లారీలను సమకూర్చి రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగినా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కుంట మల్లయ్య, బైరి అరుణ్, నెల్లి శ్రీనివాస్, మెరుగు రవి, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా అయినాపూర్ సర్పంచ్

ట్రాక్టర్లలో ఐకెపి కేంద్రం నుంచి వడ్ల తరలింపు

ట్రాక్టర్లలో ఐకేపీ కేంద్రం నుంచి వడ్లు తరలిస్తున్న దృశ్యం

కొమురవెల్లి, మే 22, ప్రభాతవార్త : ఐకేపీ కేంద్రాల్లో లారీల కొరత కారణంగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అయినాపూర్ సర్పంచ్ ఏర్పుల కళ్యాణి కృష్ణ చొరవతో ట్రాక్టర్ల ద్వారా ధాన్యాన్ని మిల్లులకు తరలించే ఏర్పాట్లుచేశారు. ఐకేపీ సెంటర్ల వద్ద లారీల కొరత వల్ల వడ్ల తరలింపులో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ట్రాక్టర్ యూనియన్ సభ్యులు తెలియజేయగా, సర్పంచ్ కళ్యాణి కృష్ణ వెంటనే స్పందించి ట్రాక్టర్ యూనియన్ సహకారంతో ట్రాక్టర్లను ఐకేపీ కేంద్రానికి రప్పించారు. అనంతరం దగ్గరుండి ధాన్యాన్ని మిల్లులకు తరలించే ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ చర్యతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. రైతులు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్ ఏర్పుల కళ్యాణి కృష్ణకు, అలాగే మిల్లులో ధాన్యం దిగుమతికి సహకరించిన ఎంఆర్వో దివ్య గారికి మరియు ఎస్ఐ మహేష్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.

గంగాధర్‌పల్లిలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

ములుగు, మే 22 (ప్రభాతవార్త): మండల పరిధిలోని గంగాధర్‌పల్లి గ్రామంలో బయోలాజికల్ ఈ లిమిటెడ్ డట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.2.50 లక్షల వ్యయంతో ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను శుక్రవారం సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే ఉద్దేశంతో వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేసిన కంపెనీ ప్రతినిధులను సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి వార్డు సభ్యులతో కలిసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుదర్శన్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించి మాట్లాడుతున్న ఫౌండేషన్ ప్రతినిధులు

కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

తొగుట, మే 22, ప్రభాతవార్త : కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తొగుటలో కార్మికుల కనీస వేతనాల అమలుపై సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి గడ్డం వివేక్ వెంయకటస్వామి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసి కార్మిక సంఘాలు, పరిశ్రమల ప్రతినిధులతో చర్చించిన అనంతరం జూన్ 1 నుంచి కొత్త కనీస వేతనాలను అమలు చేయాలని నిర్ణయించిందన్నారు. కార్మికుల సంక్షేమంతో పాటు పరిశ్రమల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అన్‌స్కిల్డ్, సెమీ స్కిల్డ్, హైస్కిల్డ్, సూపర్‌స్కిల్డ్‌గా నాలుగు విభాగాలుగా విభజించి కనీస వేతనాల అమలుపై నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ నిర్ణయం ద్వారా కార్మికులు, పరిశ్రమలకూ ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పిట్ల సత్తయ్య, అక్కం స్వామి, సర్పంచులు పాగాల శోభ కొండల్‌రెడ్డి, రాంపురం రమేష్, లచ్చుల రవీందర్, ఉపసర్పంచ్ ఫోరం అధ్యక్షుడు అమరేందర్, భరత్ తేజ, పబ్బది మల్లారెడ్డి, సిద్ది శ్రీనాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, మేకల రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

సిఎం, మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

పేదల సొంతింటి కలను నిజం చేయడమే లక్ష్యం...

తొగుట, మే 22, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తొగుటలో నిర్మించిన నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. గృహ ప్రవేశ వేడుకలో రిబ్బన్ కట్‌చేసి ఇంటిని ప్రారంభించిన ఆయనకు స్థానిక నాయకులు శాలువాతో ఘనంగా సన్మానంచేశారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను నిజం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు.

కంటోన్మెంట్ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

కంటోన్మెంట్, మే 22 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గం లోని వివిధ ప్రాంతాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. శుక్రవారం 4వ వార్డులోని విజయ్‌నగర్ కాలనీ, ఆకుల నారాయణ కాలనీ,ఎంఎస్‌కాలనీ పరిసర ప్రాంతాల్లో ఆయన పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకు న్నారు. రోడ్లు,డ్రైనేజీ, మంచినీరు,విద్యుత్‌వంటి మౌళిక సదుపా యాలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఆయా ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి రావడంతో వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి తక్షణమే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు బద్రి నాథ్ యాదవ్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు : ఆదం సంతోష్

అడ్డగుట్ట,మే 22 ప్రభాతవార్త: సికింద్రాబాద్ అసెంబ్లీ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు త్వరితగతిన పరిష్కరిం చాలని కాంటెస్టెడ్ ఎమ్మెల్యే,కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆదం సంతోష్ కుమార్ జిహెచ్ఎంసి జోనల్ కమీషనర్ మంగ తయారుకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం జోనల్ కార్యాలయంలో వివిధ వివిధ భాగాల అధికారులు,నియోజకవర్గంలోని ఆయా డివిజన్ల కాంగ్రెస్ నేతలతో కలిసి కో.. ఆర్డినేషన్ సమావేశాన్ని నిర్వహించారు. ఆయా నియో జకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో రోడ్లు,డ్రైనేజీ, పారిశుద్ధ్యం,వీధి దీపాలు, తాగునీటి వంటి సమస్యలు అస్తవ్యస్థంగా ఉన్నాయని, వాటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆమె దృష్టికి తెచ్చారు. నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రజా సమస్యలు పరిష్కరించడంతో ఘోరంగా విఫలమై య్యారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో వివిధ విభాగాల అధికారులు పలు ప్రాంతాల అభివృద్ధికి అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు జలేందర్ రెడ్డి, గంట రాజు సాగర్, శిల్పా చారి, ఆర్.రాజేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎప్పటి సమస్యలు అప్పుడే పరిష్కరిస్తా ఎమ్మెల్యే తలసాని

సికింద్రాబాద్, మే 22 ప్రభాతవార్త: డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చేస్తామని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఐడిహెచ్ కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. శుక్రవారం ఆయన కాలనీలో 41 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న చిల్డ్రన్స్ ప్లే పార్క్ నిర్మాణ పనులు ప్రారంభించారు. ముందుగా కాలనీలోని శివాలయాన్ని దర్శించుకుని పూజలు నిర్వ హించారు. నిత్యం డ్రైనేజీ పొంగిపోతుందని, తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఈ సందర్భంగా కాలనీ మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. నూతన లైన్ ఏర్పాటు తోనే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే గుర్తించారు. వెంటనే నూతన లైన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారు లను ఆదేశించారు. కాలనీలోని పిల్లల ఆహ్లాదం కోసమే ప్లే పార్క్ ను నిర్మిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కవాడిగూడ సర్కిల్ డీసీ పుష్పలత, వాటర్ వర్క్స్ ఏఈ శ్రీధర్, డీజీఎం వెంకట్ రెడ్డి, ఏఈ చంద్రశేఖర్, హార్టికల్చర్ అధికారి రాజిరెడ్డి, ఎలెక్ట్రికల్ ఏఈ రవి కుమార్, పద్మారావు నగర్ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు ఏసూరి మహేష్, లక్ష్మీ మ్రపతి, ప్రేమ్, అంబులెన్స్ సురేష్, కుమార్ యాద వ్, శ్రీకాంత్ రెడ్డి, లంక రాజు, వినోద్, అబ్బాస్ పాల్గొన్నారు.

సిఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

హైదరాబాద్, మే 22 ప్రభాతవార్త

దేశంలో ఎక్కడలేని విధంగా కనీస వేతనాల పెంపు తెలంగాణ రాష్ట్రంలోనే జరిగిందని, కార్మికులకు ఆర్థిక భరోసా కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, ఐఎన్‌టీ యూసీ రాష్ట్ర ముఖ్య ఉపాధ్యక్షుడు అధ్యక్షులు మొగుళ్ళ రాజిరెడ్డి తెలిపారు. కనీస వేతనాల పెంపుపై హర్షం వ్యక్తం చేస్తూ మొగుళ్ల రాజిరెడ్డి నేతృత్వంలో ఐఎన్‌టీయూసీ నేతలు నాంపల్లి, గాంధీ .భవన్ వద్ద శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు జి.సంజీవ రెడ్డి, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట్‌స్వామి, టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌ల చిత్రప టాలకు పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా మొగుళ్ళ రాజిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలోని కోటి 11 లక్షల మంది కార్మికులకు కార్మికుల కనీస వేతనాలను పెంచుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోవడం గొప్ప విషయమన్నారు. నగరాలు, మున్సి పల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామీణ ప్రాంతాలను పరిగణ లోకి తీసుకుని నిర్ణయించిన ఈ కనీస వేతనాల పెంపుతో 9,37,455 సంస్థల్లో పనిచేస్తున్న సుమారు 1,11,56,204 మంది కార్మికులకు లబ్ది చేకూరుతుందన్నారు. కనీస వేతనాల పెంపును గత బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. ద్రవ్యోల్బణం, నిత్యవసర వస్తువుల పెరుగుదల, ఇంటి అద్దె వంటి అనేక అంశాలను పరిగణలోకి తీసుకుని కార్మికుల శ్రేయస్సు కోసం తీర్చాటైన మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు ఉప ముఖ్యమంత్రి మ ల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామిలకు కనీస వేతనాలు పెంచినందుకు మొగుళ్ళ రాజిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూ సీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అదిల్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులను వేధించిన నిందితుడికి జైలు శిక్ష

సైఫాబాద్, మే 22 ప్రభాతవార్త: వృద్ధులైన తల్లిదండ్రులను మానసికంగా, శారీరకంగా వేధింపులకు గురిచేస్తున్న నిందితుడికి రెండు నెలలు జైలు శిక్ష విధిస్తూ, 50 రూపాయలు జరిమానా వేస్తూ న్యాయ స్థానం తీర్పు నిచ్చింది. నారాయణగూడ పోలీస్‌లు కథనం ప్రకారం నారాయణగూడ పరిధికి చెందిన జి.శ్రీనివాస్ అనే వ్యక్తి తన వృద్ధ తల్లిదండ్రులను వేధిం పులకు గురిచేస్తూ, మానసిక ఆందోళనలకు గురిచేశాడని బాధితులు పోలీస్‌స్టేషన్‌లో ఈ మేరకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేసి పూర్తి ఆధారాలతో నిందితుడిని 5వ స్పెషల్ జ్యు డిషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి ఎం.భాస్క ర్ నిందితుడికి 60 రోజులు జైలు శిక్ష, 50 రూపాయ లు జరినామా విధిస్తూ తీర్పు చెప్పారు. ఈ సందర్భంగా నారాయణగూడ పోలీసులు మాట్లాడుతూ తల్లిదండ్రు లను వేధించేవారిపైన చట్టపరంగా కఠినంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సీనియర్ సిటిజన్ల భద్రత కు నారాయణగూడ పోలీసులు ఎల్లప్పుడు ప్రాధాన్యత ఇస్తారని చెప్పారు.

కంటోన్మెంట్‌లో బిఆర్ఎస్‌ను బలోపేతం చేయాలి

కంటోన్మెంట్,మే 22 ప్రభాతవార్త: కంటోన్మెంట్ అసెంబ్లీ బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేసి పార్టీకి మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలు,నాయకులు వ్యక్తిగత విబేదాలు పక్కన పెట్టి పార్టీని బలోపేతం చేయాలని నియోజకవర్గం ఇన్‌ఛార్జి మన్నెక్రిషాంక్ తెలిపారు. శుక్రవారం బోయి న్‌పల్లిలో నివాసం ఉంటున్న కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డితో బేటీ అయి పలు అంశాలపై సుదీర్ఘ చర్చలు జరిపారు. నియోజ కవర్గంలో బిఆర్ఎస్‌కు పూర్వ వైభవం తీసుకు రావాలని, పార్టీ మెంబర్‌షిప్‌ను పెద్దఎత్తున నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

ఇళ్లవద్దకే ఆసరా పెన్షన్‌దారుల లైవ్ వెరిఫికేషన్

కంటోన్మెంట్, మే 22 ప్రభాతవార్త: మారేడ్‌పల్లి మండలంలో ఆసరా పెన్షన్లు తీసుకుంటున్న 12 వేల లబ్ధిదారులకు లైవ్ వెరిఫి కేషన్ చేసేందుకు ఆర్ఐలే ఇండ్ల వద్దకు పంపిస్తున్నామని మారేడ్‌పల్లి తహశీల్దార్ అసదుల్లాఖాన్ తెలిపారు. శుక్రవారం అడ్డగుట్ట మారేడ్‌పల్లి వాల్మీకి నగర్,లాలాపేట్,శాంతి నగర్,లాలాగూడ ప్రాంతాల్లో ఆర్.ఐలు పెన్షన్ దారులు లైవ్ వెరిఫికేషన్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే నెలలో పెన్షన్లు తీసుకోవాలంటే లైవ్ వెరిఫికేషన్ చేసుకోవాలన్నారు. అదే విధంగా అడ్డగుట్టలోని మారేడ్‌పల్లి తహశీల్ కార్యాలయంలో కూడా లైవ్ వెరిఫికేషన్ చేసుకోవచ్చన్నారు. పెన్షన్ దారులు ఆదార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్‌కాపీలను తమ వెంట తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్ధార్ రాజు నాయక్,అర్.ఐలు దండి రాజు, శ్రవన్ గౌడ్,నరేశ్‌లు పాల్గొన్నారు.

సరస్వతి పుష్కరాలకు టూర్ ప్యాకేజీ

కంటోన్మెంట్, మే 22 ప్రభాతవార్త:

జూన్ 1వ తేదీ వరకు కాళేశ్వరం వద్ద సరస్వతి అంత్య పుష్కరాలు జరుగుతున్న సందర్భంగా ఆర్‌టీసీ రాణిగం జ్ డిపో టూర్ ప్యాకేజీ నడపడానికి నిర్ణయించింది. ఈనెల 23,24 తేదీలలో ప్యాకేజీ అందుబాటులో ఉంటుందని, 40 మంది కలిసి బస్సును బుక్ చేసుకో వచ్చని డిపో మేనేజర్ ఏ.శ్రీధర్ తెలిపారు. బస్సు మీ కాలనీకే వస్తుందని తెలియజేశారు. టికెట్ ధర ఒక్కొక్కరికి రూ. 1400 ఉంటుందని తెలిపారు. బస్సు ఉదయం 5గంటలకు బయలుదేరి రాత్రి 11గంటలకు ప్రయాణం ముగుస్తుందని వివరించారు. ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవలని కోరారు.

కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

అడ్డగుట్ట, మే 22 ప్రభాతవార్త: పేదింటి ఆడబిడ్డ పెళ్లికి అర్థికంగా చేయూత నందించాలన్న ఉద్దేశంతో తొలి ముఖ్య మంత్రి కేసిఆర్ కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టారని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శుక్రవారం నియోజకవర్గంలో నివాసం ఉంటున్న 33 మందికి మంజూరైన కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కులను శుక్రవారం మారేడ్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్‌కార్యాలయంలో తలసాని చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్లు శేషుకుమారి, లక్ష్మి, బిఆర్ఎస్ నాయకులు బాల్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, అశోక్‌యాదవ్, కరుణాకర్‌రెడ్డి, రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దుండిగల్ తండా2లో డంపింగ్ యార్డ్, పవర్ ప్లాంట్‌పై ప్రజల ఆగ్రహం

దుండిగల్, మే 22, ప్రభాతవార్త

దుండిగల్ సర్కిల్ పరిధిలోని దుండిగల్ తండా2లో ఉన్న డంపింగ్ యార్డ్, పవర్ ప్లాంట్ కారణంగా స్థానిక ప్రజలు తీవ్ర ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ ఆరోపించారు. ఈ మేరకు దుండిగల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌కు శుక్ర వారం వినతిపత్రం సమర్పించారు.గత రెండు సంవత్సరాలుగా డంపింగ్ యార్డ్‌లో చెత్తను బహిరంగంగా వేయడం, అనంతరం మంటలు పెట్టడం వల్ల తండా మొత్తం పొగతో కమ్ముకుపోతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఊపిరితిత్తుల వ్యాధులు, కిడ్నీ సమస్యలు, మహిళల్లో గర్భసంచి సంబంధిత అనారో గ్యాలు పెరుగుతున్నాయని తెలిపారు. బాధితులకు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి కార్పొరేట్ వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పలుమా ర్లు అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. గతంలో తండాలను మోడల్ కాలనీలుగా అభివృద్ధి చేస్తామని, డంపింగ్ యార్డ్ చుట్టూ ప్రహరీ నిర్మించి తడి, పొడి చెత్తను వేరు చేసి ఎరువుల తయారీ చేపడతామని అధి కారులు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం చెత్తను రోడ్లపై వేస్తూ తగులబెట్టడం వల్ల పరిస్థితి మరింత దారుణంగా మారిందన్నారు.డంపింగ్ యార్డ్, పవర్ ప్లాంట్‌ను వెంటనే అక్కడి నుంచి తరలించాలని, తండాలోని రోడ్లను శుభ్రం చేసి చెత్తను తొలగించాలని ప్రజలు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మూడు తండాల ప్రజలు కలిసి ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ హెచ్చరించారు.

ఉప్పల గోపాలరావు అస్తమయం..

కెపిహెచ్‌బి కాలనీ, మే 22, ప్రభాతవార్త : ప్రజలకు అధికారులు జవాబుదారిగా పనిచేయాలని కోరుకునే ఆలోచన దిగ్గజం, ప్రశ్నించే గొంతుక, ప్రజా ఆలోచన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల గోపాలరావు ఇకలేరు. ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరుందిన కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని మలేషియన్ టౌన్ షిప్ (రెయిన్ ట్రీ పార్క్)లో నివాసం ఉంటున్న ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. అనారోగ్యం కారణంగా ఇటీవల ఆసుపత్రిలో చేరిన ఉప్పల గోపాలరావు చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున 4 గంటలకు తుది శ్వాస విడిచారు. ఆయన పార్థివ దేహాన్ని కుటుంబ సభ్యులు అపోలో మెడికల్ కళాశాలకు అందజేశారు. గుంటూరు జిల్లా బ్రాహ్మణ కోడూరు గ్రామంలో ఉప్పల లక్ష్మీ మ్రనారాయణ ఉదయ లక్ష్మీ దంపతులకు 1-3-1936న జన్మించారు. చిన్నప్పటినుండి సామాజిక స్పృహ గల విద్యార్థిగా ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారు. వ్యాపారం చేస్తే పదిమందికి మేలు చేకూర్చవచ్చనే ఉద్దేశంతో రైస్ మిల్ వ్యాపార రంగంలో స్థిరపడ్డారు. మిర్యాలగూడలో మొట్ట మొదటి రైస్ మిల్‌ను స్థాపించారు. కష్టపడే వాడికి కమ్మనైన భోజనం దొరకాలి అన్న ఉద్దేశంతో 1976 సంవత్సరంలో ప్రజా ఆలోచన వేదికను ప్రారంభించారు. అప్పటి నుండి సమాజంలో నెలకొన్న అన్యాయాలను, అక్రమాలను ప్రశ్నించడానికి ఎన్నో సభలు సమావేశాలు ఏర్పాటు చేశారు. జీవితమంతా ప్రజల పక్షాన ఉన్న ఉప్పల గోపాలరావు మృతిసైతం తన ఇష్ట ప్రకారం తన పార్థివ దేహాన్ని మెడికల్ కళాశాలకు అందించాలని సూచించడంతో అంతిమ గడియలను సైతం సమాజానికి అంకితం చేయడం విశేషం.

ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపిడివో

బెజ్జంకి, మే 22, ప్రభాతవార్త : బెజ్జంకి మండలం గూడెం గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సర్పంచ్ గూడెల్లి శ్రీకాంత్‌తో ఎంపీడీవో ప్రవీణ్ సందర్శించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో తగు జాగ్రత్తలు పాటిస్తూ పనులు చేసుకోవాలని సూచించారు. కూలీల సంఖ్యను పెరిగేలా అవగాహన కల్పించారు. అనంతరం ఉపాధిహామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసారు. తదుపరి పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి గ్రామ అభివృద్ధిపై చర్చించారు. అనంతరం ఎంపీడీవో ప్రవీణ్‌ను సర్పంచ్ శ్రీకాంత్ సన్మానించారు. కార్యక్రమంలో ఏపీఓ రాములు, పంచాయతీ కార్యదర్శి యాదగిరి పాల్గొన్నారు.

కార్మికుల కడుపు కొట్టే రాజకీయాలు ఇక సాగవు

-బిఎంఎస్ ప్రధాన కార్యదర్శి సల్ల శ్రీనివాస్

గజ్వేల్, మే 22 (ప్రభాతవార్త): గజ్వేల్, మే 22 ప్రభాతవార్త : కొత్త లేబర్ కోడ్‌ల పేరుతో కేంద్ర ప్రభుత్వం కార్మికుల గొంతు కోస్తోందని, ఇకపై వేతనాల పెరుగుదల గగనమేనని, కనీస వేతనం రూ.175కి పడిపోతుందని సృష్టించిన భయాందోళనల వెనుక ఉన్న అసలురంగు ఇప్పుడు బట్టబయలైందని ప్రజ్ఞా పూర్ రాణే మద్రాస్ లిమిటెడ్ బిఎంఎస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సల్ల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కార్మిక లోకాన్ని తప్పుదోవ పట్టించి తమ ఉనికిని కాపాడుకోవాలని కమ్యూనిస్టు నాయకులు చేస్తున్న కార్మికుల కడుపు కొట్టే రాజకీయాలు ఇక సాగవని అన్నారు. ఇప్పుడు కార్మికుల వేతనాలు పెరిగే సరికి నోట మాట రావడంలేదని, తమ తప్పును అంగీకరించే ధైర్యం లేక ఈ పెంపు సరిపోదు అంటూ ప్రెస్ నోట్‌లు విడుదల చేయడం వారి దిగజారుడు రాజకీయాలకు, ద్వంద వైఖరికి నిలువెత్తు నిదర్శనం అని విమర్శించారు. కార్మికుల వేతన సవరణలు, విడిఏ పాయింట్ల ఆధారంగా పెరిగే అలవెన్సులు అనేవి ఆర్థిక సూచికలపైన, చట్టబద్ధమైన హక్కుల పైన ఆధారపడి ఉంటాయన్నారు. ఈ పారిశ్రామిక వాస్తవాలను దాచిపెట్టి, అంతా నాశనం అయిపోతోందని ప్రచారం చేయడం అమాయక శ్రామికులను వంచించడమే అన్నారు. కార్మికుల ప్రయోజనాల కోసం యాజమాన్యాలతో జరిపే చర్చలు, పనివేళల షిఫ్ట్ టైమింగ్స్ మీద జరిగే సంప్రదింపులు పారదర్శకంగా ఉండాలి కానీ, మీ స్వార్థ రాజకీయాలకు బలికాకూడదని అన్నారు. ఇప్పటికైనా యూనియన్ నాయకులు కల్లబొల్లి కబుర్లు కట్టిపెట్టాలని, కార్మికులకు చట్టాల్లోని వాస్తవాలను, వేతన పెంపులోని గణాంకాలను ఉన్నవి ఉన్నట్లుగా వివరించాలని అన్నారు. శ్రమను నమ్ముకున్న కార్మికుల జీవితాలతో ఆడుకోవడం మానుకోవాలని, లేదంటే కార్మిక లోకమే తగిన బుద్ధి చెబుతుందని హెచ్చరించారు.

సమాజానికి సందేశాత్మక నవలలు రావాలి

ఆచార్య వెలుదండ నిత్యానందరావు

నాంపల్లి, మే 22 ప్రభాతవార్త : సమాజానికి ముఖ్యం గా యువతకు మంచి సందేశాన్ని, ఉపయుక్తంగా ఉండే నవలలు రావాలని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానందరావు అన్నారు. డా. వై.రామకృష్ణారావు రచించిన తరంగి నవల ఆకోవకు చెందిందేనని, ఆయనలోని ప్రతిభను గుర్తించే తెలుగు విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మక ప్రతిభా పురస్కారంతో సత్కరించడం జరిగిందని తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాల గురించి చెప్పేవారే కరువవుతున్న నేటి దుస్థితిలో రామకృష్ణారావు కల్పితమైనా తనదైన ప్రత్యేకశైలిలో సులువుగా అర్థమయ్యేరీతిలో అద్భుతంగా రచించారని అన్నారు. తరంగి నవల ఆయన లోతైన అధ్యయానికి నిదర్శనమని ప్రశంసించారు. వంశీ ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో సంస్థ స్వర్ణోత్సవాలు కన్నులపండువగా జరుపుకుంటున్న సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీకృ ష్ణదేవరాయ తెలుగు భాషానిలయంలోని డా. రాగిచెట్టు రంగారావు కళావేదికలో బహుగ్రంథరక్త విహారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చే సిన వెలుదండ నిత్యానందరావు ఆత్మీయ అతిథులు సుధామ, డా. ఆచార్య ఫణీంద్ర, పొత్తూరి సుబ్బారావు, వంశీ సంస్థల వ్యవస్థాపకుడు శిరోమణి డా. వంశీ రామరాజు తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి తెలుగు విశ్వవిద్యాలయ ప్రతిభా పురస్కారగ్రహీత డా. వై.రామకృష్ణారావు రచించిన తరంగి నవలను ఆవిష్కరించి తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణను ఘనం గా సత్కరించి తొలి ప్రతిని ఆయనకు అందించి ఘనంగా అంకితోత్సవం కావించారు. ముందుగా శిరోమణి వంశీరామరాజు స్వాగతోపన్యాసంలో కార్యక్రమ నేపథ్యాన్ని విశదీకరించారు. అనంతరం రచయిత రామకృష్ణారావు దంపతులను రమణాచారి ఘనంగా సన్మానించారు.

ప్రవీణ్‌కుమార్ తక్షణమే సిఎంకు క్షమాపణ చెప్పాలి

సైఫాబాద్, మే 22 ప్రభాతవార్త: బండి భగీరథ కేసు విషయంలో సిఎం రేవంత్‌రెడ్డిని, పోలీస్ యంత్రాంగాన్ని అవమానపరుస్తూ మాట్లాడిని విశ్రాంత ఐపిఎస్ అధి .కారి ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ తక్షణమే సిఎంకు, పోలీస్ శాఖకు క్షమాపణలు చెప్పాలని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేవని సతీష్‌మాదిగ డిమాండ్ చేశారు. ఒక మైనర్ బాలి క కేసు విషయంలో బండి భగీరథ్‌ను పోలీసులు అరెస్టు చేసి చర్లపల్లి జైలుకు తరలించిన విషయం అందరికి తెలిసిందేనని, ఈ కేసు విషయంలో ప్రవీణ్‌కుమార్ పో లీస్ యంత్రాంగం పట్ల ప్రజల్లో చులకన భావన కలిగే వ్యాఖ్యలు చేశారని శుక్రవారం నాడిక్కడ మీడియా ఆయన సమావేశంలో ఆరోపించారు. తప్పుచేస్తే ఎంత టివారినైనా ప్రభుత్వం వదిలిపెట్టబోదనడానికి బండి భగీరథ్ అరెస్టు ఇందుకు నిదర్శనమన్నారు. ఈ ప్రభు త్వాన్ని విమర్శించే నైతిక హక్కు ప్రవీణ్‌కుమార్‌కు, బిఆర్ఎస్ నాయకులకు లేదన్నారు. పామ్ హౌజ్‌లో పడుకున్న వారికి కాపు కాస్తున్న ప్రవీణ్‌కుమార్‌ను తెలంగాణ ప్రజల గమనిస్తున్నారని, ఆయన బిఎస్‌పిలో ఉన్నప్పుడు బిఆర్ఎస్ దొంగలు ఫోన్ ట్యాప్ చేశారని, బిఆర్ఎస్ నాయకులపై అనేక ఆరోపణలు చేసి నేడు ఆ నాయకులను వెనుకేసుకువస్తూ పోలీస్ యంత్రాంగాన్ని అవమా నిస్తే ప్రజలు చెప్పులతో తగిన బుద్ధి చెపుతారని సతీష్‌మాదిగ హెచ్చరించారు.

తల్లి మృతదేహం కోసం అన్నదమ్ముల పంచాయితీ

వృద్ధురాలి అంత్యక్రియల్లో హైడ్రామా

చిన్నశంకరంపేట, మే 22,ప్రభాతవార్త: అమ్మను మించిన దైవం లేదు అంటారు. కానీ ఆ దైవం చనిపోతే దహన సంస్కారాల కోసం కుమారులే కొట్లాడుతున్నారు. తల్లి కోసం తవ్విన గోయ్యిలో తల్లి బదులు కోడిపిల్లను పూడ్చిన విషాదకర సంఘటన చిన్నశంకరంపేట పట్టణంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం...భాగిర్తిపల్లి గ్రామానికి చెందిన ఓ వృద్ధురాలికి ముగ్గురు కుమారులు కాగా కొన్ని సంవత్సరాల క్రితం ఆమె పెద్ద కుమారుడు అనారోగ్యంతో మృతి చెందాడు. ఆ వృద్ధురాలు కూడా అనారోగ్యంతో బాధపడుతూ చిన్నశంకరంపేటలోని చిన్న కుమారుడి వద్ద ఉంటుంది.వృద్ధురాలు అనారోగ్యంతో మృతిచెందింది. దీంతో అంత్యక్రియల విషయంలో హైడ్రామ నడిచింది. తల్లి చనిపోయిన విషయం అన్నకు తమ్ముడు సమాచారం ఇచ్చి అంత్యక్రియలకు అన్ని ఏర్పాట్లు చేశాడు. ఇంతలోనే వృద్ధురాలి రెండవ కుమారుడు వచ్చి తల్లి దహన సంస్కారాలు ఇక్కడ నిర్వహించవద్దని భాగీర్తిపల్లిలోనే చేయాలని పట్టుబట్టాడు. పెద్దలు ఎంత చెప్పిన వినకుండా వృద్ధురాలి మృతదేహాన్ని భాగీర్తిపల్లికి తీసుకెళ్లాడు. ఈ సందర్భంగా పెద్దలు, పోలీసులు కలుగచేసుకొని నచ్చచెప్పె ప్రయత్నం చేయగా ఫలించలేదు. దీంతో భాగీర్తిపల్లిలోనే అంత్యక్రియలు పూర్తి చేయగా చిన్నకుమారుడు మాత్రం వెళ్లలేదు. మృతదేహం పూడ్చడానికి తీసిన గొయ్యిని అలాగే వదిలివేయకుడదని తెలుపడంతో అందులో ఓ కొడిపిల్లను వేసి పూడ్చారు. గత కొంత కాలంగా వారికి ఆస్తి తగాదాలు ఉన్నాయని స్థానికులు తెలిపారు. ఎంత ఆర్థిక తగాదాలున్నా ఇలా దహన సంస్కారాలు రెండు చోట్ల చేయడం సరికాదని అన్నారు.

వృద్ధురాలికి అంత్యక్రియలకు తీసుకెళుతున్న దృశ్యం

లక్ష్మీసుదర్శన యాగంలో మున్సిపల్ చైర్మన్ దంపతులు

నారాయణఖేడ్, మే 22, ప్రభాతవార్త:

అధిక మాసాన్ని పురస్కరించుకొని ఈనెల 18వ తేదీ నుంచి జూన్ 15వ తేదీ వరకు నిర్వహిస్తున్న శ్రీలక్ష్మీసుదర్శన యాగం కార్యక్రమం బ్రహ్మశ్రీ గురురాజ్‌శర్మ పురోహితుల ఆధ్వర్యంలో ఘనంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా శుక్రవారం నిర్వహించిన ప్రత్యేకపూజాకార్యక్రమాల్లో నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్ శెట్కార్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోమంలో పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. మహిళలు నిర్వహించిన కుంకుమాభిషేకం, సహస్రనామ పారాయణ కార్యక్రమాల్లో కూడా వారు పాల్గొన్నారు. అనంతరం మహా అన్నప్రసాదాన్ని స్వీకరించి భక్తులతో కలిసి ఆశీర్వాదాలు పొందారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

సెంట్రల్ జైలులోని మామిడి పండ్లకు వేలం

-లక్ష 80వేలకు దక్కించుకున్న మహ్మద్ నసీర్ పాష

మామిడి పండ్లకు వేలంవేస్తున్న జైలు అధికారులు

కంది, మే 22, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కేంద్ర కారాగారం ఆవదరణలో మామిడి చెట్లకు కాసిన మామిడి కాయలకు శుక్రవారం కారాగార అదికారులు వేలంవేశారు. ఉదయం 10.30 గంటలకు జరిగిన వేలం పాటలో 20మంది వ్యాపారులు పాల్గొని ఈ ఏడాదికి సంబంధించి మామిడి పండ్లకు వేలంపాడగా సంగారెడ్డి పట్టణానికి చెందిన మహ్మద్ నసీర్ పాష 1లక్ష 80వేల రూపాయలకు మామిడి పంటను వేలంలో దక్కించుకున్నట్లు కేంద్ర కారాగారం పర్యవేక్షణ అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

సిఎం, మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం

సిఎం, మంత్రుల చిత్రపటాలకు పాలతో అభిషేకం చేస్తున్న దృశ్యం

సిర్గాపూర్, మే 22, ప్రభాతవార్త:

ప్రభుత్వ కార్యాలయాల్లో కార్మికులుగా సేవలు అందచేస్తున్న కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పెంచుతూ నిర్ణయం తీసుకోవడంతో మండల కేంద్రమైన సిర్గాపూర్‌లో కార్మికులు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్ వెంకట్‌స్వామి చిత్రపటాలకు శుక్రవారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసరావుపాటిల్, ఉపసర్పంచ్ బిక్షపతి, ఎస్సీసెల్ నాయకులు కృష్ణ, శ్యాంపాటిల్, లొద్దా హనుమంతు, గంగారంపాటిల్, మంగలి రావి, వార్డుసభ్యులు లింగం, జమీల్, జుబేర్, విఠల్‌రావు, నర్సింలు, పులి రాములు, కొల బాలయ్య, అంబదాదస్, కిషోర్, మక్సూద్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్దే లక్ష్యంగా కాంగెస్ పాలన

-మొగుడంపల్లిలో 40లక్షలతో భవనాల నిర్మాణాలకు శ్రీకారం

ఫుడ్ గ్రీన్‌స్టోరేజ్ భవననిర్మాణానికి శ్రీకారం చుడుతున్న కాంగ్రెస్‌నేతలు

మొగుడంపల్లి, మే 22, ప్రభాతవార్త:

గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మక్సూర్ పేర్కొన్నారు. శుక్రవారం మండలకేంద్రమైన మొగుడంపల్లిలో 10 లక్షల రూపాయలతో గ్రామ సమైక్య భవనం, 30లక్షలతో ఫుడ్‌గ్రీన్‌స్టోరేజ్ భవన నిర్మాణాలకు సర్పంచ్ రాజు, ఎపిఎం టిక్యనాయక్‌లతోకలిసి మక్సూద్ భూమిపూజా కార్యక్రమాలు నిర్వహించి భవన నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ నవీన్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి మారుతి, ఇందిరాక్రాంతిపథకం అధికారిణి ఉషారాణి, గ్రామ ప్రముఖులు కిష్టన్న, ప్రేమ్‌కుమార్, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

కళాశాలలో అడ్మిషన్‌ల కొరకు కరపత్రం ఆవిష్కరణ

కళాశాలలో అడ్మిషన్‌ల కొరకు కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

నాగల్‌గిద్ద, మే 22, ప్రభాతవార్త:

మండలంలోని పిఎంశ్రీ మోర్గి మోడల్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్‌లో అడ్మిషన్‌లు పొందాలని ఏర్పాటుచేసిన కరపత్రాన్ని శుక్రవారం ఆవిష్కరించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ టి.సువర్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్మీడియట్‌లో అడ్మిషన్‌లు ప్రారంభం అయినట్లు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ నెల 25వ తారీఖు వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ఈ నెల 28నుంచి 30వ తేదీ వరకు దరఖాస్తుల పరిశీలన ఉంటుందన్నారు. జూన్ 1వ తేదీ నుంచి తరగతులు ప్రారంభం అవుతాయన్నారు. గ్రామాల్లో పోషకుల ఇళ్లకు చేరుకుని చిన్నారులను తమ కళాశాలలో చేర్పించాలని కరపత్రాలు కళాశాలబృందంవారు అందచేశారన్నారు. కార్యక్రమంలో పాఠశాల బృందం సాయికుమార్, పండరి, గణపత, మాణిక్యం తదితరులు గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు.

ఎలాంటి శిక్షకైనా సిద్ధం: వార్డు కౌన్సిలర్

జిన్నారం, మే 22, ప్రభాతవార్త:

క్రషర్‌లో జరుగుతున్న పేలుళ్ల వల్ల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ప్రశ్నించేందుకు వెళ్లిన తమపై అన్యాయంగా కేసు నమోదు చేశారని గడ్డపోతారం మున్సిపాలిటీ 8వవార్డు కౌన్సిలర్ అరికెల సంధ్య, ఆమెభర్త సురేష్ ఆరోపించారు. తాము ఎలాంటి తప్పు చేయలేదని, తప్పు చేసినట్లు నిరూపిస్తే ఎలాంటి శిక్షకైనా సిద్ధమని స్పష్టం చేశారు. బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ క్రషర్ వద్ద సిబ్బందిని బెదిరించి, డబ్బులు డిమాండ్ చేశారంటూ తమపై కేసు నమోదు కావడంతో శుక్రవారం వారు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రషర్ పేలుళ్ల కారణంగా గ్రామంలో ఇళ్లకు పగుళ్లు వస్తున్నాయని, ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని తెలిపారు. గ్రామ ప్రజల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లేందుకే వెళ్లామని, అయితే దానిని తప్పుగా చూపిస్తూ కేసులుపెట్టడం బాధాకరమన్నారు. తాము ఒక్క రూపాయి అయినా డబ్బు డిమాండ్ చేసినట్లు నిరూపిస్తే ఎలాంటి శిక్షకైనా సిద్ధమని తెలిపారు. ఈ వ్యవహారంలో న్యాయపరంగా పోరాటం కొనసాగిస్తామని స్పష్టంచేశారు.

కొనుగోలు కేంద్రాల్లో అన్నదాతల పడిగాపులు

లారీలు రావు.. ధాన్యం పోదు..

కొనుగోలు కేంద్రాల్లోనే పడి ఉన్న వడ్ల కుప్పలు

నారాయణఖేడ్, మే 22, ప్రభాతవార్త:

సంగారెడ్డి నారాయణఖేడ్ వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆరుగాలం కష్టపడి అన్నదాతలు పంట పండించేందుకు నానా తంటాలు పడి పంట పండించి, చేతికొచ్చాక విక్రయం మరో పెద్ద సమస్యగా మారింది. మండలంలోని పిఎసిఎస్, డిసిఎంఎస్ కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ నెమ్మదిగా సాగుతుండటంతో, రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంటకోసి నెలరోజులు కావస్తున్నా కొనుగోళ్లు ముందుకుసాగడంలేదని వాపోతున్నారు. గత 25 రోజులుగా రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద చెట్ల కింద పడిగాపులు కాస్తూ, తమ ధాన్యాన్ని అమ్ముకునేందుకు వేచిచూస్తున్నారు. అసలే ఎండాకాలం, దానికి తోడు వసతుల కొరత, కేంద్రాల్లో సరైన సదుపాయాలు లేకపోవడం రైతుల ఇబ్బందులను మరింత పెంచుతోంది. టెంట్లు, తాగునీటి సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఎండల్లో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక తరుగు పేరుతో జరుగుతున్న దోపిడీపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 40కిలోల ధాన్యం బస్తాకు సుమారు 2.25కిలోల వరకు తరుగు తీస్తున్నారని, క్వింటాల్‌కు 8 నుండి 10 కిలోల వరకు నష్టం కలుగుతోందని అంటున్నారు. లారీల అన్‌లోడ్ తర్వాత షార్ట్ వచ్చిందని చెప్పి, ఒక్కో లారీకి 6 నుండి 7 క్వింటాళ్ల వరకు ధాన్యం తగ్గిస్తున్నారని ఆరోపిస్తున్నారు. కొనుగోలు కేంద్రాల సిబ్బంది, రైస్‌మిల్లర్ల యజమానులు చేతులు కలిపి రైతులను నష్టపరుస్తున్నారని రైతులు విమర్శిస్తున్నారు. ఈ విషయంపై ప్రశ్నిస్తే, ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అంటూ బెదిరింపులకు దిగుతున్నారని అంటున్నారు. అలాగే హమాలీచార్జీల విషయంలో కూడా అక్రమాలు జరుగుతున్నాయని రైతులు చెబుతున్నారు. హమాలీ పేరుతో రైతులనుంచి రూ.51 వసూలు చేసి, హమాలీలకు రూ.42 మాత్రమే ఇచ్చి, మిగిలిన రూ.8ను సెంటర్ నిర్వాహకులు తమ వద్దే ఉంచుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో తమగోస ఎవరికి చెప్పుకోవాలో తెలియక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి, కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న అక్రమాలపై తగిన విచారణ జరిపి, బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

కొనుగోలు కేంద్రాలలో రైతుల తీవ్ర ఇబ్బందులు

కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్న రైతులు

నిజాంపేట్, మే 22, ప్రభాతవార్త:

నిజాంపేట్ సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ మండల వ్యాప్తంగా పిఎస్‌సిఎస్ ఇసిఎంఎస్ సెంటర్ నిర్వాహకుల నిర్లక్ష్యం వల్ల ధాన్యం కొనుగోలుకేంద్రాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంటను కాపాడేందుకు రైతులు పడుతున్న ఇబ్బందుల కంటే ధాన్యాన్ని అమ్ముకునేందుకు వరికుప్పల దగ్గర పడిగాపులు కాస్తున్న ఇబ్బందులే ఎక్కువగా ఉండడంతో, ధాన్యాన్ని అమ్ముకోవడానికి అష్టకష్టాలు పడుతున్నారు. సెంటర్‌లో టెంట్లు, వాటర్ ఫెసిలిటీ కూడా లేదని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. 40కిలోల బస్తాకు రెండు కిలోల పావు వరకు తరుగుతో క్వింటాల్‌కు 8 లేదా 10 కిలోల తరుగు దోపిడీజరుగుతోంది. లారీ అన్‌లోడ్ అయ్యాక షార్ట్‌వచ్చిందని లారీకి ఆరు లేదా ఏడు క్వింటాళ్ల ధాన్యం పొల్లు తాళ్లు ఉన్నాయని రైతుల కష్టాన్ని దోచుకుంటున్నారు. కొనుగోలుసెంటర్ సిబ్బంది రైస్ మిల్లర్ల ఓనర్లు చేతులు కలిపి రైతులను నట్టేటముంచుతున్నారు. రైతులు ప్రశ్నిస్తే ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అని బెదిరిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. హమాలీ పేరుతో పిఎస్‌సిఎస్ డిసిఎంఎస్ సిబ్బంది రైతుల దగ్గర 51రూపాయలు ఎక్కువ తీసుకుని హమాలీలకు 42రూపాయలు ఇచ్చి మిగతా సొమ్ము 8 రూపాయలు సెంటర్‌నిర్వాహకులు రైతులసొమ్ము విక్రయించుకుంటున్నారు. రైతులు తమగోస ఎవరికి చెప్పుకోవాలని మండిపడుతున్నారు ఉన్నతాధికారులు స్పందించి జరుగుతున్న దోపిడీపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు

-మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్

ఇందిరమ్మ ఇంటిని ప్రారంభిస్తున్న ఆంజనేయులుగౌడ్, తదితరులు

నర్సాపూర్, మే 22, ప్రభాతవార్త:

ఇల్లులేని అర్హులైన ప్రతిపేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వం అందిస్తుందని మెదక్ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ అన్నారు. శుక్రవారం నర్సాపూర్ మండలం ఖాజీపేట్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని నూతనగృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ ప్రతి అర్హులైన పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించే దిశగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. జూన్ 2నుండి ఇందిరమ్మ ఇళ్ల రెండోవిడత ప్రక్రియ ప్రారంభమవుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఖాజీపేట్ సర్పంచ్ యాదగిరిగౌడ్, రెడ్డిపల్లి సర్పంచ్ పద్మావతిఅశోక్‌గౌడ్, నాయకులు మహిపాల్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

చిన్నశంకరంపేట, మే 22, ప్రభాతవార్త:

అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్‌చేసి కేసు నమోదుచేసినట్లు స్థానిక ఎస్ఐ శివానందం తెలిపారు. మండలపరిధి చందాపూర్‌లో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారనే సమాచారంతో దాడులు నిర్వహించి, డ్రైవర్ రాజుపై కేసునమోదుచేసినట్లు తెలిపారు. ఎవరైనా అనుమతిలేకుండా ఇసుకను తరలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బట్టకుంట చెరువుకు మరమ్మతు పనులు

బట్టికుంట చెరువు కట్టకు మరమ్మతు పనులు కొనసాగుతున్న దృశ్యం

అల్లాదుర్గం, మే 22, ప్రభాతవార్త:

వర్షాకాలంలో వరదనీటి తాకిడికి మండలకేంద్రమైన అల్లాదుర్గంలోని బట్టికుంట చెరువుకు పడిన గండిని పూడ్చేపనులు శుక్రవారం ప్రారంభం అయ్యాయి. తెగిపోయిన చెరువుకట్ట మరమ్మతు పనులకు ప్రభుత్వం 16లక్షల హెచ్‌డిఎఫ్ పథకంలో నిధులు మంజూరు చేయడంతో శుక్రవారం ఇరిగేషన్ శాఖ అధికారుల సమక్షంలో మరమ్మతు పనులకు శ్రీకారం చుట్టారు. గతేడాది కురిసిన భారీవర్షాలకు చెరువుకు గండిపడటంతో 200 ఎకరాల్లో సాగవుతున్న వరి పంట నీటి మునిగిపోవడంతో రైతులు ఆర్థికంగా నష్టాలకు గురయిన విషయం పాఠకులకు విదితమే. చెరువుకు మరమ్మతు పనులు ప్రారంభం కావడంతో ఆయకట్ట రైతులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ సుబ్బలక్ష్మి, ఏఈ వైష్ణవి, ఇంచార్జి ఎంపిడిఓ చంద్రశేఖర్, ఎంపిఓ గంగారం, వట్‌పల్లి మార్కెట్‌కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి, ఉపాధ్యక్షులు సాయిబాబా, జిల్లా కాంగ్రెస్ ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు బలరాం, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు నర్సారెడ్డి, కాంగ్రెస్‌నాయకులు సుభాష్‌రావు, బాలకిషన్, సురేష్‌గుప్తా, అంజాగౌడ్, సురేష్‌గౌడ్, బేతయ్య, శ్రీశైలం, ఆయాగ్రామాల సర్పంచులు మద్దూరి సౌమ్య, శ్రీనివాస్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, శంకర్‌నాయక్, మానెనాయక్, ఉపసర్పంచ్ పాండు తదితరులు పాల్గొన్నారు.

శవ రాజకీయాలు మానుకోవాలి

మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

చిన్నశంకరంపేట, మే 22, ప్రభాతవార్త:

బిఆర్ఎస్‌పార్టీ శవ రాజకీయాలు మానుకోవాలని కాంగ్రెస్‌పార్టీ జిల్లా సీనియర్ నాయకులు రమణ, గోపాల్‌రెడ్డి, రాజిరెడ్డి, మోహన్‌నాయక్‌లు అన్నారు. శుక్రవారం కాంగ్రెస్‌పార్టీ మండలాధ్యక్షుడు మోహన్‌నాయక్ నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలపరిధి అగ్రహారం గ్రామానికి చెందిన రాజయ్య ఆర్థిక ఇబ్బందులతో రెండురోజులక్రితం ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. మాజీ ఎమ్మెల్యే పద్మారెడ్డి రాజయ్యమృతిని రాజకీయం చేయడం తగదన్నారు. మృతునికి ఆర్థిక ఇబ్బందులు ఉన్న విషయం వాస్తవమేనని, ధాన్యం కొనుగోలు కాకపోవడంతో ఆత్మహత్య చేసుకున్నాడని చెప్పడం సరికాదన్నారు. ప్రజాప్రభుత్వం కాంగ్రెస్ అని, ఏగ్రామానికి వెళ్లినా ఇందిరమ్మ ఇళ్లు దర్శనమిస్తాయన్నారు. రైతు రాజయ్య మృతిపట్ల సంతాపం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో సత్యనారాయణ, శివకుమార్, శ్రీనివాస్‌రెడ్డి, రాజు, రామచంద్రం తదితరులున్నారు.

సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్

నారాయణఖేడ్, మే 22, ప్రభాతవార్త:

జహీరాబాద్ ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్ స్వగృహంలో ఆయన ఆదేశాల మేరకు సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను బాధితకుటుంబాలకు మున్సిపల్ చైర్మన్ నగేష్ శెట్కార్ పంపిణీచేశారు. కమలాపూర్‌కి చెందిన తోట విశ్వతేజకు రూ.19000, రూ.25000 లంబాడీ ఇట్యానాయక్, రూ.19500 శివన్నగారి సురేందర్ శంకరంపేట, రూ.48000 మండది మహేందర్‌రెడ్డి దూదగొం, రూ.22500 కర్కని పోచమ్మ మన్సూర్‌పూర్ తదితర ప్రాంతాలకు చెందిన లబ్దిదారులు ఈసహాయం పొందారు. ఈ చెక్కులను ఖేడ్ మున్సిపల్ చైర్మన్ నాగేష్ శెట్కార్ చేతులమీదుగా అందించారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో మంచినీటి కష్టాలు..

తాగునీటి కోసం వేచి చూస్తున్న కాలనీ వాసులు

వెల్దుర్తి, మే 22, ప్రభాతవార్త:

మండలకేంద్రమైన వెల్దుర్తిలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో త్రాగునీటి సమస్యలు తారాస్థాయికి చేరాయి. డబుల్ బెడ్‌రూమ్‌ల్లో నివాసం ఉంటున్న మహిళలు ఖాళీబిందెలతో శుక్రవారం నిరసనవ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించి ఇచ్చిన డబుల్ బెడ్రూం ఇళ్లలో నివసిస్తున్న పేద కుటుంబాలు గుక్కెడు నీటికోసం గోసపడుతున్నారు. భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటడంతో పక్కనే ఉన్న హల్దీవాగుసైతం ఎడారిగా మారడంతో తాగునీరులేక ప్రజలు అల్లాడుతున్నారు. డబుల్ బెద్రూం లో ఏర్పాటుచేసిన నల్లాలనుండి చుక్కనీరు రాకపోవడంతో గ్రామపంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే ట్యాంకర్‌ను పంపించారు. ఇంటికి ఒకబిందె చొప్పున మాత్రమే పంపడంతో మహిళలు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇచ్చినప్పటికీ, త్రాగడానికి గుక్కెడునీరు లేక మహిళలు తల్లడిల్లుతున్నారు. ఒక్క బిందె నీరుతో వంటకు, తాగడానికి సరిపోతాయా? మరి స్నానానికి, బట్టలు పిండుకోవడానికి ఎక్కడికివెళ్లాలని మహిళలు మండిపడ్డారు. రోజులతరబడి మురికిబట్టలతోకాలంవెళ్లదీస్తున్నామని, అధికారులు ఇప్పటికైనా స్పందించి తాగునీటిని సరఫరాచేయాలని అలాగే బోరు మంజూరు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు. ఇల్లు కట్టించి చేతులు దులుపుకుంటే సరిపోదు, నీటి సౌకర్యం లేకపోతే మేము ఎలా ఉండేదని అంటున్నారు. టాంకర్ నీటికోసం ఎండలో ఎదురుచూడడం గంటల తరబడి వరుసలో నిలబడడం, వృద్ధుల పరిస్థితి మరీ దారుణంగా తయారైంది అన్నారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ ఉన్నప్పటికీ, చుక్కనీరు రావడం లేదని అధికారులు వెంటనే స్పందించి రెండు, మూడు ట్యాంకర్లను పంపించాలని మిషన్ భగీరథ నల్లాలు సరిచేయాలని మహిళలు డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో ఖాళీబిందెలతో గ్రామపంచాయతీ కార్యాలయం ముట్టడిస్తామని, ఆమరణ నిరాహారదీక్షకు దిగుతామని మహిళలు హెచ్చరించారు.

బేటీ బచావో బేటీ పడావోపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న అధికారులు

నారాయణఖేడ్, మే 22, ప్రభాతవార్త:

మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని మహిళా సాధికారత కేంద్రం ద్వారా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా లింగనాయక్‌పల్లి గ్రామ ఉపాధి హామీ పని ప్రదేశంలో బేటీ బచావో బేటీ పడావో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మహిళాసాధికారత కేంద్రం ఫైనాన్షియల్ స్పెషలిస్ట్ పి.నర్సింలు మాట్లాడుతూ మహిళల హక్కులు, భద్రత, మహిళలకు సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పించారు. సర్పంచ్ శ్రీమతి లక్ష్మిభూమయ్య మాట్లాడుతూ మహిళాసాధికారత, మహిళల అభివృద్ధి, సమాజంలో మహిళల పాత్ర గురించి వివరించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, వార్డుసభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్, మహిళలు పాల్గొన్నారు.

ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి

-అందోలు-జోగిపేట మున్సిపల్ ఛైర్మెన్ ఎస్.క్రిష్టారెడ్డి

జోగిపేట, మే 22, ప్రభాతవార్త:

ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉన్నపుడు సమాజం బాగుంటుందని అందోలు-జోగిపేట మున్సిపల్‌ఛైర్మెన్ ఎస్.క్రిష్టారెడ్డి అన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మెప్మా ఆధ్వర్యంలో కౌమారదశలో ఉన్న బాలికలకు హెల్త్ స్క్రీనింగ్ శిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా బాలికలకు హిమోగ్లోబిన్, షుగర్ పరీక్షలతోపాటు బాలికల పొడవు, బరువులను కొలతలు వేశారు. అనంతరం ఆరు రకాల పుస్తకాలను విద్యార్థినులకు అందచేశారు. ఈ సమావేశానికి వైస్ ఛైర్మెన్ ఆకుల సత్యనారాయణ(చిట్టిబాబు), మున్సిపల్‌కమిషనర్ రవీందర్, ఆసుపత్రి ఇంఛార్జ్ సూపరిండెంట్ డాక్టర్ అశోక్, డాక్టర్ నితిన్, డాక్టర్ బాంధవి, మెప్మా టిఎంసి భిక్షపతిగౌడ్, ఆర్పీలు, ఆశావర్కర్లు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేటలో రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

ముఖ్యమంత్రి ఫ్లెక్సీకి పాలతో అభిషేకంచేస్తున్న కార్మికులు

రామాయంపేట, మే 22, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 1 కోటి 11 లక్షల మంది కార్మికులకు కనీస వేతనాలు పెంచుతూ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయంపై రామాయంపేట మున్సిపల్ కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. జూన్ 1 నుంచి అమల్లోకి రానున్న ఈ నిర్ణయానికి కృతజ్ఞతగా శుక్రవారం పట్టణంలోని మెదక్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులతో కలిసి మున్సిపల్ కార్మికులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కార్మికశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావ్ చిత్రపటాలకు పాలతో అభిషేకం నిర్వహించారు. రామాయంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షురాలు చింతల స్వప్న స్వామి ఆధ్వర్యంలో, మున్సిపల్ చైర్‌పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులలతో పాటు కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు రమేష్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు గజవాడ నాగరాజు, గుగులోత్ రవి, దేవుని రంజిత్, కోఆప్షన్ సభ్యులు దేమే యాదగిరి, గౌస్, డిసిసి ఉపాధ్యక్షుడు చింతల యాదగిరి, డిసిసి కార్యదర్శి పోచమ్మల గణేష్, పార్టీ సీనియర్ నాయకులు జీడిపల్లి సత్యం, డాకి స్వామి, విప్లవ్, దేవుని నర్సింలు, భూమ రమేష్, యెనిశెట్టి అశోక్, దారం సంతోష్, పచ్చుంటి రాము, కుమార్‌సాగర్, శంకర్, భాస్కర్, బొట్ల బాబు, యూత్‌కాంగ్రెస్ నాయకులు చింతల నరేష్, పవన్, నరేందర్, భాను, నితిన్, సుధీర్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

సర్వేయర్ల మహాధర్నా విజయవంతం చేయాలి

-యూనియన్ జిల్లా అధ్యక్షుడు తాటిపల్లి రాంకీ

రామాయంపేట, మే 22, ప్రభాతవార్త:

తెలంగాణ లైసెన్స్ సర్వేయర్ల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 26న హైదరాబాద్‌లోని ధర్నా చౌక్ వద్ద నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని లైసెన్స్ సర్వేయర్ల యూనియన్ మెదక్ జిల్లా అధ్యక్షుడు తాటిపల్లి రాంకీ పిలుపునిచ్చారు. రామాయంపేట మండలం అక్కన్నపేటకు చెందిన ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా లైసెన్స్ సర్వేయర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఈధర్నా చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలోని లైసెన్స్ సర్వేయర్లు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిర్వహించే ఈ ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. లైసెన్స్ సర్వేయర్ల హక్కులు, ఉద్యోగ భద్రత, పెండింగ్ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ కార్యక్రమం ఉంటుందని ఆయన వివరించారు.

కార్మికుల వేతనాల పెంపు హర్షణీయం

-మండల పార్టీ అధ్యక్షులు నరేందర్‌గౌడ్

ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలతో అభిషేకం చేస్తున్న కార్మికులు

పాపన్నపేట, మే 22, ప్రభాతవార్త:

కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తీసుకున్న వేతనాల పెంపు నిర్ణయం హర్షణీయమని మండల పార్టీ అధ్యక్షులు నరేందర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన పాపన్నపేట సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి వివేక్ వెంకటస్వామి, మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు చిత్రపటాలకు కార్మికులతో కలిసి పాలతో అభిషేకం చేశారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు వెంకటేశం, స్థానిక పార్టీ అధ్యక్షులు టప్ప రాములు, సర్పంచులు శ్రీధర్, శ్రీనివాస్, బాలయ్య, ఉపసర్పంచ్ సద్దాం హుసేన్, మాజీ ఉపసర్పంచ్ ఖలీం, నాయకులు భూమయ్య, సతీష్, నాని, సత్యనారాయణ, ఇబ్రహీం, శివయ్య, కిష్టయ్య, ప్రసాద్, అంజి, మహేష్, నాగరాజు, గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు ఉన్నారు.

గీతంలో వినూత్న మార్గదర్శన కార్యక్రమం

పటాన్‌చెరు, మే 22, ప్రభాతవార్త:

విద్యార్థులకు సాధికారత కల్పించేలక్ష్యంతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఒక వినూత్న విద్యార్థి మార్గదర్శన కార్యక్రమానికి శ్రీకారంచుట్టింది. టిఎంసిజి డైరెక్టర్ డాక్టర్ రోజీనా మాథ్యూ దీనికోసం ఓ కార్యక్రమానికి రూపొందించారు. విద్యార్థులు విద్య, వృత్తి, వ్యక్తిగత అభివృద్ధికి సంబంధించిన ఆందోళనలను పరిష్కరించుకోవడంలో సహాయపడటానికి టాక్ టైమ్ పేరుతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. స్లాట్ల సంఖ్య పరిమితంగా ఉన్నందున, విద్యార్థులు తమవంతుగా సమయాన్ని పొందే టప్పుడు స్పష్టమైనచర్చాంశాలతో సిద్ధంగారావాలని, అవకాశాన్ని బాధ్యతాయుతంగా ఉపయోగించుకోవాలని డాక్టర్ రోజీనా స్పష్టీకరించారు.